పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 10 సంచిక : 43 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు (ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శనివారం 17 అక్టోబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME 10 ISSUE :43 PAGES :8 EDITOR : G. A. RAO (ANAND GANTYADA) PUBLISHED : KAKINADA SAT 17 OCTOBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

సత్యసాయి జిల్లాలో విషాద ఘటన..

నీట మునిగి ఐదుగురు మహిళలు మృతి..

లోకేశ్ దిగ్భ్రాంతి

- మిగతా 2లో

- శ్రీ సత్యసాయి జిల్లాలో దుర్ఘటన
- గొల్లపల్లి జలాశయంలో మునిగి ఐదుగురు మహిళలు మృతి
- విహారయాత్రకు వెళ్లి సరదాగా ఈతకు దిగడంతో ఘటన
- మృతుల కుటుంబాలకు మంత్రి నారా లోకేశ్ ప్రగాఢ సానుభూతి
- బాధిత కుటుంబాలను ఆదుకుంటామని ప్రభుత్వ హామీ

శ్రీ సత్యసాయి జిల్లాలో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. పెనుకొండ సమీపంలోని గొల్లపల్లి జలాశయంలో ఈతకు వెళ్లి ఐదుగురు మహిళలు నీట మునిగి మృతి చెందారు. విహారయాత్ర కోసం వెళ్లిన వీరి జీవితాల్లో ఈ సంఘటన అంతులేని విషాదాన్ని నింపింది.

రాయలసీమలో రణరంగం..

నామినేషన్ల వేళ టీడీపీ, వైసీపీ శ్రేణుల మధ్య రాళ్ల దాడి

- ఏపీలో మున్సిపల్ ఎన్నికలకు ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ
- పుంగనూరు, రాయచోటిలో ఉద్రిక్త పరిస్థితులు
- అన్నమయ్య జిల్లా పుంగనూరులో వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ
- నామినేషన్ల ప్రక్రియలో ఇరువర్గాలు రాళ్లు, కర్రలతో దాడులు
- ఎంపీ మిథున్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని దాడి జరిగిందన్న వైసీపీ
- పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని అధికార పార్టీపై విపక్షం ఆరోపణ

అన్నమయ్య జిల్లా పుంగనూరు, రాయచోటిలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల తొలి రోజైన శుక్రవారం వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ చెలరేగింది. ఇరువర్గాలు పరస్పరం రాళ్లతో దాడులు చేసుకోవడంతో వాతావరణం ఉద్రిక్తంగా మారింది. అటు రాయచోటిలో వాహనాలకు నిప్పంటించారు.

- మిగతా 2లో

సాలూరులో పొలిటికల్ ట్విస్ట్..

పదవి కోసం హడావుడిగా ప్రేమ పెళ్లి.. పొత్తుల రాజకీయంతో టీడీపీ నేత ఆశలు ఆవిరి

- సాలూరు మున్సిపల్ ఛైర్మన్ పదవి కోసం హడావుడిగా పెళ్లి చేసుకున్న టీడీపీ నేత
- సీటు బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో తన ప్రియురాలి మెడలో తాళి కట్టిన హర్షవర్ధన్
- పొత్తుల సర్దుబాటులో భాగంగా ఆ స్థానం జనసేన పార్టీకి కేటాయింపు
- పదవి కోసం పెళ్లి చేసుకున్నా ఫలితం లేకపోవడంతో తీవ్ర నిరాశలో యువ నేత
- స్థానిక రాజకీయాల్లో ఈ పెళ్లి ఉదంతం హాట్ టాపిక్‌గా మారిన వైనం

- మిగతా 2లో

జనసేన 'గ్రాడ్యుయేట్ ఎక్స్ ప్రెస్' ప్రారంభించిన పవన్ కల్యాణ్

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం జనసేన ప్రచార రథం ప్రారంభం
- 'గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్'ను జెండా ఊపి ప్రారంభించిన పవన్ కల్యాణ్
- అభ్యర్థి గడల శ్రీనివాసరావు గెలుపునకు పలు సూచనలు
- యువత సమస్యలు తెలుసుకునే వేదికగా ఉండాలని పిలుపు

పెన్ పవర్ డెస్క్:ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రు ల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి జనసేన సిద్ధమైంది. ఈ ఎన్నికల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'జనసేన గ్రాడ్యుయేట్

- మిగతా 2లో

జేసీ ప్రభాకర్ రెడ్డి వర్గానికి వార్నింగ్...

కేతిరెడ్డి పెద్దారెడ్డిపై కేసు నమోదు.. వేడెక్కిన తాడిపత్రి

పెన్ పవర్ డెస్క్:అనంతపురం జిల్లా తాడిపత్రిలో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత కేతిరెడ్డి పెద్దారెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో రెచ్చగొట్టేలా, బెదిరింపులకు పాల్పడేలా ఆయన వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ తెలుగుదేశం పార్టీ తాడిపత్రి పట్టణ అధ్యక్షుడు హాజీ బాషా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

- మిగతా 2లో

ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

- విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న సీఎం చంద్రబాబు దంపతులు
- ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు, సారె సమర్పణ
- ముఖ్యమంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అధికారులు
- దర్శనానంతరం పండితుల వేదాశీర్వచనం
- దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబా బు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి శు క్రవారం విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు, సారెను వారు సమర్పించారు. ఇంద్రకీలాద్రికి

- మిగతా 2లో

విమాన టికెట్ ధరల రూల్స్ ఫైనల్ చేయండి

పెన్ పవర్ డెస్క్:విమాన టికెట్ ధరలను నియంత్రించేందుకు ఉద్దేశించిన నూతన నిబంధనల విషయం కొలిక్కి వచ్చిందని, వీటికి పరిపాలనాపరమైన అనుమతులు కూడా లభించాయని సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. వచ్చే రెండు వారాల్లో వాటిని నోటిఫై చేస్తామని

- మిగతా 2లో

అమెరికాలో ఘోరం:

భార్యను పొడిచి చంపి, భారత్‌కు పారిపోతూ పట్టుబడ్డ భర్త

- అమెరికాలో భార్యను దారుణంగా హత్య చేసిన అంకుర్ పటేల్
- కలిసి జీవించేందుకు నిరాకరించడంతో ఈ ఘాతుకానికి పాల్పడిన భర్త
- కూతురిని చూపిస్తానని నమ్మించి షికాగోకు పిలిపించిన వైనం
- హత్య అనంతరం భారత్‌కు పారిపోయేందుకు ప్రయత్నించి విఫలం

- మిగతా 2లో



వర్షంలోనూ తరగని భక్తి..

తిరుమలలో వైభవంగా శ్రీవారి గరుడ సేవ

- నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడ వాహన సేవ
- వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పోటెత్తిన లక్షలాది మంది భక్తులు
- లక్ష్మీకాసుల మాలతో గరుత్మంతునిపై దర్శనమిచ్చిన మలయప్ప స్వామి
- గోవింద నామస్మరణతో మార్మోగిన తిరుమల పురవీధులు
- భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేసిన టీటీడీ యంత్రాంగం

- మిగతా 2లో

ఢిల్లీలో హై టెన్షన్..

పోలీసుల అదుపులో అభిజిత్ దీప్కే, నేహా బోరా

పెన్ పవర్ డెస్క్: కాక్రోచ్ జనతా పార్టీ లెహ్రా దో తిరంగా నిరసన కార్యక్రమంతో దేశ రాజధాని ఢిల్లీలో హై టెన్షన్ నెలకొంది. శాంతి భద్రతలు, ఇతర కారణాలతో కన్నాట్?ప్లేస్?లో సీజేపీ లెహ్రా దో తిరంగా ర్యాలీకి ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించారు. ఈ క్రమంలోనే ర్యాలీలో పాల్గొనకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సీజేపీ ఫౌండర్ అభిజిత్ దీప్కేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో సీజేపీ మద్దతుదారులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అభిజిత్?ను తరలిస్తోన్న పోలీస్ వాహవాన్ని సీజేపీ ప్రొటెస్టర్స్

- మిగతా 2లో

ఇది ప్రభుత్వాన్ని మార్చే కుట్ర

బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్

- అభిజీత్ దీప్కే, నేహా బోరాను కస్టడీలోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు
- విదేశీ శక్తులతో దేశాన్ని అస్థిరపరిచే ప్రయత్నం చేస్తున్నారన్న నితిన్ నబీన్
- ప్రజాస్వామ్యంలో అధికారం ప్రజా తీర్పుతో వస్తుందని వ్యాఖ్య

- మిగతా 2లో

పిల్లల సోషల్ మీడియా భద్రత.. కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

- సోషల్ మీడియా ముప్పు నుంచి పిల్లల రక్షణపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు
- పటిష్ఠమైన నియంత్రణ, వయసు నిర్ధారణ ఉండాలని కోరిన పిటిషనర్లు
- ప్రస్తుత చట్టాలు సరిపోవని, పిల్లలపై తీవ్ర ప్రభావం పడుతోందని పిటిషన్‌లో వెల్లడి
- ఆన్‌లైన్ వేధింపులు, మానసిక ఆరోగ్యంపై పిటిషనర్ల ఆందోళన
- తదుపరి విచారణను డిసెంబర్ 3వ తేదీకి వాయిదా వేసిన ధర్మాసనం

- మిగతా 2లో

ఎడిటర్ వ్యూ

రాయలసీమలో రణరంగం..

- మొదటి పేజి తరువాయి

వివరాల్లోకి వెళితే.. వైసీపీ లోక్‌సభా పక్ష నేత, రాజంపేట ఎంపీ పీవీ మిథున్ రెడ్డి పార్టీ అభ్యర్థులతో కలిసి నామినేషన్లు దాఖలు చేసేందుకు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. టీడీపీ కార్యకర్తలు తమ కాన్వాయ్‌ను అడ్డుకుని, నామినేషన్ కేంద్రానికి వెళ్లకుండా నిరోధించే ప్రయత్నం చేశారని వైసీపీ ఆరోపించింది. కర్రలు, ఇనుప రాడ్లతో వాహనాలపై దాడి చేశారని, ఈ ఘటనలో పలు వాహనాలు ధ్వంసమయ్యాయని తెలిపింది. ఈ ఘర్షణలో కొందరికి గాయాలయ్యాయి.

ఈ దాడి తనపై జరిగిన హత్యాయత్నమని వైసీపీ తీవ్రంగా ఖండించింది. ఎన్నికల ప్రక్రియను హింసతో అడ్డుకునేందుకు టీడీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించింది. ఘటన జరిగినప్పుడు అక్కడే ఉన్న పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని, తమ అభ్యర్థులకు రక్షణ కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించింది. ఈ ఘటనపై రాష్ట్ర ఎన్నికల సంఘం వెంటనే స్పందించాలని డిమాండ్ చేసింది. బాధ్యులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని, అభ్యర్థులకు భద్రత కల్పించి ప్రశాంతంగా నామినేషన్లు వేసేలా చూడాలని కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ ప్రాంతంలో నెలకొన్న రాజకీయ వైరం ఈ ఘర్షణతో మరోసారి బయటపడింది.

ఇది ప్రభుత్వాన్ని మార్చే కుట్ర

కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను, ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఐసా) అధ్యక్షురాలు నేహా బోరాను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఎలక్టోరల్ రోల్స్‌లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో తలపెట్టిన 'లెహ్రా దో తిరంగా' నిరసన ర్యాలీకి కొద్దిసేపటి ముందు ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ సాయంత్రం 5 గంటలకు సెంట్రల్ పార్క్‌లో నిరసన చేపట్టాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. అయితే, ఈ ర్యాలీకి మున్సిపల్ కౌన్సిల్ నుంచి అనుమతి లేదని, ఆ ప్రాంతంలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 163 అమల్లో ఉందని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలోనే ర్యాలీకి ముందు అభిజీత్ దీప్కేను, నేహా బోరాను కస్టడీలోకి తీసుకున్నారు. ఈ అరెస్టులు రాజకీయంగా తీవ్ర దుమారం రేపాయి. ప్రతిపక్షాలు విదేశీ శక్తులతో కలిసి 'ప్రభుత్వాన్ని మార్చే కుట్ర' (రెజీమ్ ఛేంజ్) పన్నుతున్నాయని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తీవ్ర ఆరోపణలు చేశారు. 'రెజీమ్ ఛేంజ్' వంటి పదాల వాడకంతో ప్రతిపక్షాల అసలు ఎజెండా దేశం ముందు బయటపడిందని.. విదేశీ శక్తులతో కలిసి దేశాన్ని అస్థిరపరిచేందుకు అర్బన్ నక్సల్స్ పన్నిన పన్నాగం ఇది అని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో అధికారం ప్రజల తీర్పుతో వస్తుంది కానీ, అరాచకంతో కాదు అని ఆయన హితవు పలికారు. నేతల అరెస్టులు జరిగినప్పటికీ, సుమారు 200 నుంచి 300 మంది నిరసనకారులు కన్నాట్ ప్లేస్‌కు చేరుకుని తమ నిరసనను కొనసాగించారు.

జనసేన 'గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్' ప్రారంభించిన పవన్ కల్యాణ్

- మొదటి పేజి తరువాయి

ఎక్స్‌ప్రెస్' ప్రచార రథాన్ని పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ శుక్రవారం హైదరాబాదులో ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ జనసేన అభ్యర్థిగా బరిలో ఉన్న డాక్టర్ గడల శ్రీనివాసరావుకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రచారానికి సంబంధించి ఆయనకు పలు సూచనలు చేశారు. ఈ 'గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్' కేవలం ఎన్నికల ప్రచార వాహనంగానే పరిమితం కాకూడదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలను నిరంతరం తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేసే ఒక ప్రజాసేవా వేదికగా ఇది కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. హైదరాబాదులోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి

చేరుకున్న ముఖ్యమంత్రి దంపతులకు దేవాదా య శాఖ ఉన్నతాధికారులు, ఆలయ కార్యనిర్వహణాధికారి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో వారిని అమ్మవారి దర్శనానికి తీసుకువెళ్లారు. గర్భాలయంలో చంద్రబాబు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి పట్టువస్త్రాలను, ఆయన అర్ధాంగి సారెను అమ్మవారికి సమర్పించారు. దర్శనం ముగిసిన అనంతరం, ఆలయ పండితులు ముఖ్యమంత్రి దంపతులకు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం వారికి అమ్మవారి తీర్థప్రసాదాలను, జ్ఞాపికను అందజేశారు. దసరా నవరాత్రుల సందర్భంగా ముఖ్యమంత్రి స్వయంగా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయతీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సత్యసాయి జిల్లాలో విషాద ఘటన.. నీట మునిగి ఐదుగురు మహిళలు మృతి..

- మొదటి పేజి తరువాయి

వివరాల్లోకి వెళితే, పెనుకొండ పట్టణంలోని దర్గాపేటకు చెందిన కొందరు మహిళలు శుక్రవారం విహారయాత్ర కోసం గొల్లపల్లి జలాశయానికి వెళ్లారు. వీరిలో ఐదుగురు సరదాగా ఈత కొట్టేందుకు నీటిలోకి దిగారు. అయితే, నీటి లోతు ఎక్కువగా ఉండటంతో ఊహించని విధంగా మునిగిపోయారు. సమీపంలో ఉన్నవారు వారిని కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

మృతదేహాలను వెలికితీసి, పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులను మహీం, హసీనా, పుష్పలత, గాయత్రమ్మ, అశ్వినిగా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతుల కుటుంబాలను ఆదుకుంటాం: మంత్రి లోకేశ్

ఈ దురదృష్టకర సంఘటనపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "శ్రీ సత్యసాయి జిల్లా గొల్లపల్లి జలాశయం వద్దకు విహారయాత్రకు వెళ్లి ఐదుగురు మహిళలు మృత్యువాత పడటం చాలా బాధాకరం. మృతులకు నివాళులర్పిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది" అని లోకేశ్ పేర్కొన్నారు. ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు మహిళలు ఒకేసారి మృతి చెందడంతో దర్గాపేటలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. వారి కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో ఆ ప్రాంతం శోకసంద్రంలో మునిగిపోయింది.

వర్షంలోనూ తరగని భక్తి..
తిరుమలలో వైభవంగా శ్రీవారి గరుడ సేవ

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో అత్యంత ముఖ్యమైన గరుడ వాహన సేవ శుక్రవారం రాత్రి అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ఉత్సవాల్లో ఐదో రోజైన ఈ పర్వదినాన, స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రుడైన గరుత్మంతునిపై మలయప్ప స్వామి వారు ప్రత్యేకమైన లక్ష్మీకాసుల హారంతో అలంకృతులై తిరుమాడ వీధుల్లో విహరించారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా లక్షలాది మంది భక్తులు గోవింద నామస్మరణతో స్వామివారిని దర్శించుకుని భక్తి పారవశ్యంలో మునిగితేలారు. శుక్రవారం రాత్రి 6:30 గంటలకు వాహన సేవ ప్రారంభమైంది. గజరాజుల గంభీర నడకలు, మంగళవాయిద్యాలు, కళాకారుల భజనలు, కోలాటాలు, జీయంగార్ల వేదఘోషల నడుమ గరుడ వాహనంపై శ్రీవారు ముందుకు కదిలారు. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పిస్తూ "గోవిందా.. గోవిందా.." అంటూ చేసిన జయజయధ్వానాలతో సప్తగిరులు మార్మోగాయి. స్వామివారి దివ్యమంగళ స్వరూపాన్ని కనులారా వీక్షించిన భక్తులు తన్మయత్వం చెందారు.

వర్షంలోనూ అచంచల విశ్వాసం

మధ్యాహ్నం నుంచి తిరుమలలో వర్షం కురుస్తున్నప్పటికీ భక్తుల ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. చిరుజల్లులను సైతం లెక్కచేయకుండా గంటల తరబడి గ్యాలరీల్లో వేచి ఉండి, గరుత్మంతునిపై ఉన్న తమ ఆరాధ్య దైవాన్ని దర్శించుకున్నారు. వర్షంలో వేచి ఉన్న భక్తులకు టీటీడీ అధికారులు అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు, బాదంపాలు, అల్పాహారం వంటివి అందించి వారిని ఆదుకున్నారు. టీటీడీ కల్పించిన సౌకర్యాలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. వైష్ణవ సంప్రదాయంలో గరుడ సేవకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. పక్షిరాజైన గరుడుడు భగవంతునికి నిత్య సేవకుడు, పరమ భక్తుడు. ఆయనపై స్వామివారు విహరించడం భక్తికి, శరణాగతికి ప్రతీక. గరుడ వాహనంపై ఉన్న స్వామివారిని దర్శించుకుంటే సర్వపాపాలు తొలగిపోయి, జ్ఞాన వైరాగ్యాలు సిద్ధిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. ఈ అపురూప ఘట్టాన్ని తిలకించడం జన్మ ధన్యమైనట్లుగా భక్తులు భావిస్తారు. ఈ అద్భుతమైన కార్యక్రమంలో తిరుమల జీయర్ స్వాములు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు, జేఈవోలు డా. ఎ. శరత్, ప్రభల గోపీనాథ్, సీవీఎస్వో మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జేసీ ప్రభాకర్ రెడ్డి వర్గానికి వార్నింగ్...
కేతిరెడ్డి పెద్దారెడ్డిపై కేసు నమోదు.. వేడెక్కిన తాడిపత్రి

- మొదటి పేజి తరువాయి

వివరాల్లోకి వెళ్తే, మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా పెద్దారెడ్డి తన ప్రత్యర్థి జేసీ ప్రభాకర్ రెడ్డి వర్గాన్ని ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వైసీపీ తరఫున మున్సిపల్ ఛైర్‌పర్సన్ అభ్యర్థిగా ఫయాజ్ బాషాను బరిలోకి దింపుతున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రత్యర్థి, టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డిపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి, ఆయన అనుచరులు తమ పార్టీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా బెదిరిస్తున్నారని కేతిరెడ్డి ఆరోపించారు. తనను తాడిపత్రి రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారని, కోర్టు అనుమతితో రావాల్సి వచ్చిందని గుర్తుచేశారు. "నేను వచ్చినప్పటి నుంచి నా చిటికెన వేలు వెంట్రుక కూడా పీకలేకపోయారు. అధికారం శాశ్వతం కాదు, ఈ విషయం ప్రభాకర్ రెడ్డి అనుచరులు, ఆయనకు మద్దతిచ్చే అధికారులు గుర్తుంచుకోవాలి. నాతో పెట్టుకుంటే ప్రతీకారం తీర్చుకుంటా" అని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలనే ఆధారంగా తీసుకుని, టీడీపీ నేత హాజీ బాషా పోలీసులకు ఫిర్యాదు చేశారు. పెద్దారెడ్డి వ్యాఖ్యలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. హాజీ బాషా ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు పెద్దారెడ్డిపై బీఎన్ఎస్ 192, 351(2), 223 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎన్నికల వేళ ఈ ఘటన తాడిపత్రిలో రాజకీయ ఉద్రిక్తతలను మరింత పెంచింది.

సాలూరులో పొలిటికల్ ట్విస్ట్.. పదవి కోసం హడావుడిగా ప్రేమ పెళ్లి.. పొత్తుల రాజకీయంతో టీడీపీ నేత ఆశలు ఆవిరి!

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి తారస్థాయికి చేరింది. నామినేషన్ల గడువు సమీపిస్తుండటంతో టికెట్ల కోసం ఆశావహులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో జరిగిన ఓ 'పొలిటికల్ పెళ్లి' ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. మున్సిపల్ ఛైర్మన్ పదవిని దక్కించుకోవాలనే ఆశతో ఓ యువ నేత హడావుడిగా పెళ్లి చేసుకున్నా, పొత్తుల రాజకీయం అతడి ఆశలపై నీళ్లు చల్లింది.

ఏం జరిగిందంటే?

సాలూరుకు చెందిన టీడీపీ యువ నేత, మాజీ కౌన్సిలర్ వైకుంఠపు హర్షవర్ధన్‌కు రాజకీయంగా మంచి పట్టుంది. అతడి తండ్రి వైకుంఠపు పంచముఖి కూడా గతంలో కౌన్సిలర్‌గా పనిచేశారు. దీంతో ఈసారి మున్సిపల్ ఛైర్మన్ పదవి తనకే దక్కుతుందని హర్షవర్ధన్ ధీమాతో ఉన్నారు. అయితే, ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్లతో సీన్ మొత్తం మారిపోయింది. సాలూరు మున్సిపల్ ఛైర్‌పర్సన్ స్థానాన్ని బీసీ మహిళకు కేటాయించారు. దీంతో అతడికి ప్రత్యక్షంగా పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. అయినా పట్టు వదలకుండా, పదవిని తమ కుటుంబానికే దక్కించుకోవాలని హర్షవర్ధన్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. తాను ఎనిమిదేళ్లుగా ప్రేమిస్తున్న గుళ్ల మంజీరాను వెంటనే పెళ్లి చేసుకోవాలని నిశ్చయించుకున్నారు. వాస్తవానికి మరో ఆరు నెలల్లో వీరి పెళ్లి జరగాల్సి ఉంది. కానీ, రిజర్వేషన్ సమీకరణాలను తనకు అనుకూలంగా మార్చుకునేందుకు, ముహూర్తాలు కూడా చూడకుండా, బంధువులను సైతం పిలవకుండా హడావుడిగా మంజీరా మెడలో తాళి కట్టారు. తన భార్య ద్వారా ఎలాగైనా ఛైర్‌పర్సన్ టికెట్ సాధించి, పరోక్షంగా పీఠాన్ని దక్కించుకోవాలని ప్లాన్ చేశారు.

కూటమి దెబ్బతో నిరాశ

హర్షవర్ధన్ ప్రణాళిక బాగానే ఉన్నా, రాజకీయ పరిణామాలు ఆయనకు అనుకూలించలేదు. టీడీపీ–జనసేన కూటమి పొత్తుల సర్దుబాటులో భాగంగా, ఆయన ఆశలు పెట్టుకున్న సాలూరు మున్సిపల్ ఛైర్‌పర్సన్ స్థానాన్ని జనసేన పార్టీకి కేటాయించారు. ఎన్నో ఆశలతో, అత్యంత వేగంగా పెళ్లి చేసుకున్న హర్షవర్ధన్‌కు ఈ పరిణామం తీవ్ర నిరాశను మిగిల్చింది.

మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి విధేయుడిగా, బలమైన సామాజిక వర్గం అండ ఉన్నా, పొత్తుల రాజకీయం ముందు అతడి వ్యూహం ఫలించలేదు. పదవి కోసం ప్రేమను, పెళ్లిని ఉపయోగించుకోవాలనుకున్న యువ నేత టికెట్ కథ ఇలా ఊహించని విధంగా ముగియడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.

పిల్లల సోషల్ మీడియా భద్రత.. కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల వల్ల పిల్లలు ఎదుర్కొంటున్న ప్రమాదాల నుంచి వారిని రక్షించేందుకు సమగ్రమైన, పటిష్ఠమైన నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు స్పందించింది. ఈ విషయంపై ఈరోజు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు విచారణ చేపట్టింది. 'ది ఎమరాల్డ్ హైట్స్ ఇంటర్నేషనల్ స్కూల్', దాని డైరెక్టర్ సిద్ధార్థ్ సింగ్ గిర్నార్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. సోషల్ మీడియా వాడకానికి కనీస వయసు నిబంధనలు, ఆన్‌లైన్ వేధింపుల నుంచి రక్షణ కల్పించే మార్గదర్శకాలు రూపొందించాలని వారు తమ పిటిషన్‌లో కోరారు. కేంద్ర ప్రభుత్వం, మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, న్యాయ మంత్రిత్వ శాఖ, జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఇప్పటికే ఇలాంటి అంశంపై పెండింగ్‌లో ఉన్న మరో కేసుతో ఈ పిటిషన్‌ను ధర్మాసనం జతచేసింది. తదుపరి విచారణను డిసెంబర్ 3వ తేదీకి వాయిదా వేసింది. ప్రస్తుతం చాలా సోషల్ మీడియా సంస్థలు 13 ఏళ్ల కనీస వయసును స్వీయ-ధృవీకరణ పద్ధతిలో అమలు చేస్తున్నాయని, ఇది భారతీయ చట్టాల ప్రకారం పిల్లలకు లభించాల్సిన రక్షణకు సరిపోదని పిటిషనర్లు వాదించారు. 2023 నాటి డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ ప్రకారం 18 ఏళ్లలోపు ప్రతి ఒక్కరినీ 'పిల్లలు'గా పరిగణిస్తారని, వారికి అదనపు రక్షణ కల్పించాలని గుర్తుచేశారు. తల్లిదండ్రుల ధృవీకరణతో కూడిన అనుమతి, వారి ప్రవర్తనను

ట్రాక్ చేయకుండా ఉండటం, లక్షిత ప్రకటనలపై పరిమితులు వంటివి ఇందులో ఉన్నాయని పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతమున్న చట్టాలు అసంపూర్తిగా ఉన్నాయని, పిల్లల భద్రతకు సంబంధించి వయసు నిర్ధారణ, తల్లిదండ్రుల ప్రమేయం, సోషల్ మీడియా సంస్థల జవాబుదారీతనంపై స్పష్టమైన విధానం లేదని పిటిషన్‌లో ఆరోపించారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు సైబర్‌బుల్లీయింగ్, వేధింపులు, హానికర కంటెంట్, అపరిచితుల నుంచి ప్రమాదకర పరిచయాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధిక వినియోగం వల్ల నిద్రలేమి, ఏకాగ్రత తగ్గడం, ఆందోళన, ఆత్మన్యూనత, చదువుపై శ్రద్ధ తగ్గడం వంటి సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో పిల్లల ఖాతాలకు తప్పనిసరి ప్రైవసీ సెట్టింగ్‌లు, వయసుకు తగిన యాక్సెస్, హానికర కంటెంట్‌పై ఆంక్షలు విధించేలా మార్గదర్శకాలు జారీ చేయాలని పిటిషనర్లు సుప్రీంకోర్టును అభ్యర్థించారు.

ఢిల్లీలో హై టెన్షన్.. పోలీసుల అదుపులో అభిజిత్ దీప్కే, నేహా బోరా

- మొదటి పేజి తరువాయి

అడ్డుకున్నారు. ఈ పరిణామంతో అక్కడ కాసేపు ఉద్రిక్తతల నెలకొంది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు సీజేపీ మద్దతుదారులను చెదరగొట్టి అభిజిత్ దీప్కేను అక్కడి నుంచి తరలించారు. సీజేపీ లెహ్రా దో తిరంగా ర్యాలీ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కన్నాట్ ప్లేస్ లో భారీగా భద్రతా బలగాలను మోహరించారు. కన్నాట్ ప్లేస్?ను పోలీసులు పూర్తిగా అదుపులోకి తీసుకుని పలు ఆంక్షలు అమలు చేశారు.

నేహా బోరా అరెస్ట్

సీజేపీ లెహ్రా దో తిరంగా పిలుపు మేరకు ఢిల్లీలోని మండి హౌస్ ప్రాంతంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. చేతిలో జాతీయ జెండాలు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. నిరసనకు అనుమతి లేకపోవడంతో ఐసా కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షురాలు నేహా బోరా, పంకజ్ భట్టాచార్య తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఈ క్రమంలో పోలీసులు, ఐసా కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. శాంతియుతంగా నిరసన తెలపకుండా అడ్డుకోవమేంటని ఢిల్లీ పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు.. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కన్నాట్ ప్లేస్, మండి హౌస్ ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు.

సీజేపీ లెహ్రా దో తిరంగా మార్చ్ ఎందుకుంటే..?

ధర్నాలు , ఆందోళనలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం ఢీనోటిఫై చేసిన జంతర్ మంతర్?లో నిరసన వ్యక్తం చేసిన కాక్రోచ్ పార్టీ ప్రతినిధులు సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకాలపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకాలపై కేసు, అరెస్ట్?ను నిరసిస్తూ అక్టోబర్ 16వ తేదీన ఢిల్లీలోని కన్నాట్ ప్లేసులో లెహ్రా దో తిరంగా యాత్రకు సీజేపీ పిలుపునిచ్చింది. శాంతి భద్రతల కారణాలతో సీజేపీ లెహ్రా దో తిరంగా మార్చ్?కు ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించారు.

అమెరికాలో ఘోరం:
భార్యను పొడిచి చంపి, భారత్‌కు పారిపోతూ పట్టుబడ్డ భర్త

అమెరికాలో ఒక ప్రవాస భారతీయుడు దారుణానికి ఒడిగట్టాడు. తనతో తిరిగి కలిసి జీవించేందుకు నిరాకరించిందన్న కోపంతో కట్టుకున్న భార్యను కత్తితో పొడిచి దారుణంగా హత్య చేశాడు. అనంతరం నేరం నుంచి తప్పించుకునేందుకు భారత్‌కు పారిపోవాలని ప్రయత్నించి, ఎయిర్‌పోర్టులో పోలీసులకు చిక్కాడు. షికాగోలో జరిగిన ఈ దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే, భారత సంతతికి చెందిన అంకుర్ పటేల్ (31), అతని భార్య కొంతకాలంగా షికాగోలో నివసిస్తున్నారు. వీరికి ఒక కుమార్తె ఉంది. గత మే నెల నుంచి వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో విడివిడిగా ఉంటున్నారు. కుటుంబ సభ్యుల ఒత్తిడితో ఆమె ఒకసారి తిరిగి వచ్చినా, మళ్లీ విభేదాలు రావడంతో వేరే నగరానికి వెళ్లిపోయింది. లూసియానాలో తన మాజీ సహోద్యోగితో కొత్త జీవితం ప్రారంభించింది. అయితే, వారి కూతురిని మాత్రం అంకుర్ పటేల్ తన వద్దే ఉంచుకున్నాడు. భార్య వేరొకరితో ఉండటాన్ని సహించలేని అంకుర్, ఆమెకు, ఆమె కొత్త భాగస్వామికి బెదిరింపులు పంపాడు. భార్యకు తెలియకుండా కూతురిని భారత్‌లోని తన తల్లిదండ్రుల వద్దకు పంపించేశాడు. ఆ తర్వాత, కూతురిని చూపిస్తానని నమ్మించి భార్యను షికాగోలోని తన అపార్ట్‌మెంట్‌కు రప్పించాడు. ఆమె తన భాగస్వామితో కలిసి కారులో రాగా, అతను బయటే వేచి ఉన్నాడు. అపార్ట్‌మెంట్‌లోకి వెళ్లిన ఆమెకు కూతురు కనిపించలేదు. ఈ క్రమంలో, తనతో కలిసి జీవించాలని అంకుర్ కోరగా, ఆమె అందుకు నిరాకరించింది. తన కొత్త భాగస్వామితోనే ఉంటానని స్పష్టం చేయడంతో ఆగ్రహంతో ఊగిపోయిన అంకుర్, కత్తితో ఆమె మెడపై పొడిచి హత్య చేశాడు. ఎంతసేపటికీ ఆమె తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన ఆమె భాగస్వామి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. మరోవైపు, అంకుర్ స్నేహితులు అతని అపార్ట్‌మెంట్‌కు వచ్చి చూడగా, వాషింగ్ మెషీన్ వద్ద ఆమె మృతదేహం కనిపించింది. హత్య అనంతరం అంకుర్ నేరుగా షికాగో ఓ'హేర్ ఎయిర్‌పోర్టుకు వెళ్లి భారత్‌కు టికెట్ కొనేందుకు ప్రయత్నించాడు. కానీ కౌంటర్ మూసి ఉండటంతో, సమీపంలోని హోటల్‌లో బస చేసి, మరుసటి రోజు టికెట్ కొనుగోలు చేశాడు. అయితే, అప్పటికే అప్రమత్తమైన పోలీసులు అతడిని విమానం ఎక్కేలోపే అరెస్ట్ చేశారు. పోలీసుల విచారణలో, ఆమె తనను నిరాకరించడంతోనే "పని పూర్తి చేశానని" అంగీకరించాడు. పోస్టుమార్టం నివేదికలో, ఆమె శరీరంపై అనేక గాయాలు ఉన్నట్లు గుర్తించారు. ప్రాణాలు కాపాడుకునేందుకు ఆమె పోరాడిందని, ఈ క్రమంలోనూ మరికొన్ని గాయాలయ్యాయని తేలింది. పోలీసులు అంకుర్ పటేల్‌పై ఫస్ట్-డిగ్రీ మర్డర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విమాన టికెట్ ధరల రూల్స్ ఫైనల్ చేయండి

- మొదటి పేజి తరువాయి

పేర్కొంది. ఇందుకు సంబంధించిన పిటిషన్‌ను మరోసారి విచారించిన సర్వోన్నత న్యాయస్థానం.. నవంబర్ 16న తదుపరి విచారణ చేపడతామని తెలిపింది. అప్పటిలోగా కొత్త నిబంధనలను తమ ముందు ఉంచాలని కేంద్రాన్ని ఆదేశించింది. డిమాండ్ ఉన్న సమయాల్లో విమానయాన సంస్థలు టికెట్ ధరలను ఊహించని విధంగా పెంచుతుండడంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇలా ఇష్టానుసారంగా పెంచడంతో విమాన ప్రయాణం ఖరీదుగా మారుతోందని, వీటిని నియంత్రించాలని కోరుతూ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ధ:రల నిర్ణయంపై మరింత నిశిత పరిశీలన జరగాలని, పరిష్కార చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఈ పిటిషన్‌పై కొంతకాలంగా విచారణ జరుపుతోన్న సర్వోన్నత న్యాయస్థానం.. నిబంధనలు పాటించని ఎయిర్‌లైన్స్‌పై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ప్రభుత్వానికి సూచించింది. అయితే, 'భారతీయ వాయుయాన్ అధినియం–2024' చట్టం కింద కొత్త నిబంధనలు రూపొందించిన కేంద్రం.. ఈ ముసాయిదాను సుప్రీం కోర్టుకు ఇటీవలే అందించింది.

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

సరస్వతీ దేవిగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు.

కిర్లంపూడి, పెన్ పవర్, అక్టోబర్,16: కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడిలో వేంచేసియున్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు శుక్రవారం 6 వ రోజు సరస్వతి దేవిగా దర్శనమిచ్చారు. దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకుని అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు తీర్థ ప్రసాదములు స్వీకరించారు. సరస్వతి దేవి అవతారంలో ఉన్న వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని భారీ సంఖ్యలో విద్యార్థినీ,విద్యార్థులు తరలివచ్చి సరస్వతి దేవి పూజలు నిర్వహించి పుస్తకాలు పెన్నులు పెన్నులు చేశారు.

మందపల్లి మందేశ్వరాలయంలో వైభవంగా సరస్వతీ పూజలు

చిన్నారులకు అక్షరాభ్యాసాలు.. మహిళలకు సామూహిక కుంకుమార్చనలు

ఆలయ అభివృద్ధికి ఈవో సురేష్‌బాబు ప్రత్యేక కృషి

కొత్తపేట, పెన్ పవర్, అక్టోబర్ 16: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలోని శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామివారి దేవస్థానంలో శుక్రవారం సరస్వతీ పూజలు, అక్షరాభ్యాసాలు, సామూహిక కుంకుమ పూజలను వైభవంగా నిర్వహించారు. దేవస్థానం అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. చిన్నారులతో ఉచిత సామూహిక సరస్వతీ పూజలు, అక్షరాభ్యాసాలు నిర్వహించగా, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు చేశారు.

ఈ సందర్భంగా పూజల్లో పాల్గొన్న చిన్నారులకు పలకలు, బలపాలు, పుస్తకాలు, కలాలు అందజేశారు. మహిళలకు పూజా సామగ్రి, పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. చిన్నారుల్లో విద్యాభ్యాసంపై ఆసక్తిని పెంపొందించడంతోపాటు, మహిళల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని ప్రోత్సహించేలా కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం.

భక్తులకు మెరుగైన సేవలందించడంలో ఈవో చొరవ

దేవస్థానం సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి దారపురెడ్డి సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఆలయంలో భక్తులకు ఆధ్యాత్మిక సేవలను అందించడంతోపాటు, పండుగలు, పర్వదినాలను పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం, సంప్రదాయబద్ధమైన పూజా కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణపై ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. దేవస్థానంలో నిర్వహించే ఉత్సవాల్లో భక్తులు భాగస్వాములయ్యేలా చర్యలు చేపడుతూ, ఆలయ సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తున్నారు. పూజల్లో పాల్గొన్న చిన్నారులకు విద్యా సామగ్రి, మహిళలకు పూజా సామగ్రిని అందజేయడం ద్వారా ఆధ్యాత్మికతతోపాటు సామాజిక సేవకు ప్రాధాన్యమిచ్చారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంధం సత్య వెంకట నాగాజీ, దంగేటి సాయి నాగభూషణం, నేరేడుమిల్లి మహాలక్ష్మి,ఏడుకొండలు, గవర వీర వెంకట సత్యనారాయణ, చిలకమర్తి అనంతలక్ష్మి సావిత్రి, శ్రీనివాస్, తణుకు వీరభద్రరావు, కోటిపల్లి సుబ్బలక్ష్మి, సుబ్రహ్మణ్యం, అర్చకులు, ఎక్స్‌అఫీషియో సభ్యుడు అయలూరి శ్రీరామమూర్తి, వేదపండితులు, దేవస్థానం సిబ్బంది, గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామస్తులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

పిఠాపురం, గొల్లప్రోలు, పెద్దాపురం, సామర్లకోటల్లో ఎన్నికల కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్

స్ట్రాంగ్ రూముల వద్ద రెండు అంచెల భద్రత

సీసీ కెమెరాలతో నిరంతర నిఘా

కాకినాడ, పెన్ పవర్, అక్టోబర్ 16: జిల్లాలో పురపాలక సంఘాల ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టర్ పిఠాపురం, గొల్లప్రోలు, పెద్దాపురం, సామర్లకోట పురపాలక సంఘాల్లో విస్తృతంగా పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేస్తున్న పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, ఓట్ల లెక్కింపు కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల సామగ్రి పంపిణీ, పోలింగ్ ముగిసిన అనంతరం సామగ్రి స్వీకరణ, ఓట్ల లెక్కింపు ప్రక్రియతో పాటు బ్యాలెట్ పెట్టెలను భద్రపరిచే స్ట్రాంగ్ రూముల వద్ద చేపట్టాల్సిన భద్రతా చర్యలపై అధికారులతో సమీక్షించారు. ప్రతి కేంద్రంలో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, మైక్ వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.స్ట్రాంగ్ రూముల వద్ద రెండు అంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ, పోలీసు ఉన్నతాధికారులకు కలెక్టర్ సూచించారు. ఎన్నికల సామగ్రి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు.రెవెన్యూ, మున్సిపల్, పోలీసు, విద్యుత్ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలు జారీ చేసిన మార్గదర్శకాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా అన్ని ఏర్పాట్లను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.మొత్తం ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయతను కాపాడేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్లు ఎస్. దివిజ రాజేశ్వరరావు,కె. శ్రీకాంత్ రెడ్డి,పోలీసు ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు, ఇతర ఎన్నికల విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల వేళ శాంతిభద్రతలపై పోలీసుల ప్రత్యేక దృష్టి...

శంఖవరం పెన్ పవర్ అక్టోబర్ 16 :- ఎన్నికల సందర్భంగా శంఖవరం మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా శాంతిభద్రతలను పటిష్టంగా నిర్వహించి, ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాడు సీఐ బి. సూర్య అప్పారావు సూచించారు. ఈ మేరకు అన్నవరం పోలీస్ స్టేషన్లో పోలీస్ సిబ్బంది, గ్రామ సచివాలయాల జీఎంఎస్కేలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల మధ్య అనవసర వివాదాలు, ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీస్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. గ్రామ సచివాలయాల జీఎంఎస్కేలు తమ పరిధిలోని గ్రామాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, శాంతిభద్రతలకు సంబంధించి ఏవైనా సమస్యలు తలెత్తే అవకాశ ముంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలీస్ శాఖకు, సచివాలయ సిబ్బందికి మధ్య సమన్వయం ఉండటం ద్వారా ఎన్నికల సమయంలో ఎదురయ్యే సమస్యలను సకాలంలో గుర్తించి తగిన చర్యలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ చట్ట నిబంధనలను పాటించాలని, ప్రజలు తమ ఓటు హక్కును ఎలాంటి భయం,ఒత్తిడి లేకుండా వినియోగించుకునేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సీఐ సూచించారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వర్తించాలని పోలీస్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. శంఖవరం మండల పరిధిలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు సంబంధిత శాఖల మధ్య సమన్వయం, ముందస్తు అప్రమత్తత కీలకమని ఈ సమావేశంలో వివరించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ అన్ని విధాలా అప్రమత్తంగా ఉండాలని సీఐ బి. సూర్య అప్పారావు సూచించారు.

సరస్వతీ అలంకరణలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు

భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజ.. కనులపండువగా దీపోత్సవం

ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 16 ర్యాలి గ్రామంలోని త్రిమూర్తి నగర్‌లో కొలువుదీరిన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవి నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. విద్యా ప్రదాయినిగా, జ్ఞాన స్వరూపిణిగా అలంకరించిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకున్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా ఆలయ సన్నిధిలో నిర్వహించిన సరస్వతీ పూజా కార్యక్రమంలో చిన్నారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విద్యాబుద్ధులు, జ్ఞానం, వివేకం ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థిస్తూ పూజలు నిర్వహించారు. చిన్నారులు ప్రత్యేకంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. పూజానంతరం భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన దీపోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించి అమ్మవారికి భక్తితో మొక్కులు సమర్పించారు. దీపాల వెలుగులతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. భక్తులంతా కలిసి నిర్వహించిన దీప మహోత్సవం కనులపండువగా సాగింది. దీపాల కాంతుల మధ్య అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులతో త్రిమూర్తి నగర్‌లో పండుగ వాతావరణం నెలకొంది. అమ్మవారి అనుగ్రహం పొందేందుకు భక్తులు పూజలు, దీపారాధనల్లో పాల్గొని భక్తిని చాటుకున్నారు. ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు, దీపోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలి

- **ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల నోడల్ అధికారులకు**
- **కలెక్టర్ హరేంధిర ప్రసాద్ దిశానిర్దేశం**
- **పోలింగ్ నిర్వహణకు 9,900 మంది ఉద్యోగుల నియామకం**

కాకినాడ, పెన్ పవర్, అక్టోబర్ 16: జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, పురపాలక సంఘాల ఎన్నికలను పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు తమకు కేటాయించిన విధులు, బాధ్యతలను సమన్వయంతో, జవాబుదారీతనంతో నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తూచా తప్పకుండా అమలు చేస్తూ, నిర్దేశిత గడువులోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు, నిర్లక్ష్యానికి తావులేకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సకాలంలో పరిష్కరించుకోవాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల జాబితాలను విభజించి, ఏఎస్‌డీ, మార్క్డ్ కాపీలను సిద్ధం చేయాలని, ఓటరు స్లిప్పులను ముద్రించి ఓటర్లకు పంపిణీ చేయాలని తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తులు కేటాయించి బ్యాలెట్ పత్రాల ముద్రణ చేపట్టాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, రహస్య ఓటింగ్ కంపార్ట్‌మెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ నిర్వహణ కోసం 9,900 మంది ఉద్యోగులను నియమించినట్లు వెల్లడించారు.ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ నిర్దేశిత తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి, విధులపై స్పష్టత కల్పించాలని తెలిపారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, రవాణా, స్వీకరణ, భద్రపరిచే ప్రక్రియలో నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో అధికారులు నిష్పాక్షికంగా వ్యవహరించాలని, ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులపై నిర్లక్ష్యం చేయకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, మున్సిపల్, రవాణా తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టి, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రతి నోడల్ అధికారి రోజువారీగా తన విభాగం పనుల పురోగతిని సమీక్షించి, నివేదికలను సకాలంలో సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పారదర్శకత, నిష్పాక్షికత, జవాబుదారీతనం, సమయపాలనకు ప్రాధాన్యం ఇస్తూ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అర్హులైన ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో డీఆర్వో డాక్టర్ డి. తిప్పే నాయక్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ, పెద్దాపురం ఆర్డీవో పి. కృష్ణమూర్తి, సీపీవో పి. త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ. శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి పి. రమేష్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జ్యోతుల రాము, జడ్పీ సీఈవో లక్ష్మణరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆలమూరు బంగారు పాప (స్వర్ణ బాల) అమ్మవారి ఆలయంలో వైభవంగా మూల నక్షత్రం పూజలు

ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 16: దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా పవిత్ర మూలా నక్షత్రం శుక్రవారం నాడు ఆలమూరులో అత్యంత పురాతనమైన బంగారు పాప (స్వర్ణ బాల) అమ్మవారి ఆలయంలో వైభవోపేతంగా ఆలయ అర్చకులు కాళ్లకూరి సూరి పండు, నరేంద్ర శర్మ ఆధ్వర్యంలో సరస్వతీ పూజ కార్యక్రమం నిర్వహించారు. స్వర్ణ బాల అమ్మవారి ఆలయంలో సరస్వతీ పూజలో పాల్గొనడానికి అధిక సంఖ్యలో విద్యార్థులు, చిన్నారులు తరలివచ్చారు.గ్రామానికి చెందిన వెత్సా రాము తనయుడు వెత్సా రవి దంపతుల సౌజన్యంతో అమ్మవారి పాదాల వద్ద పుస్తకములు, కలములను ఉంచి, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారి ప్రసాదంగా విద్యార్థులకు వాటిని వితరణ చేశారు. స్వర్ణ బాల అమ్మవారి అనుగ్రహంతో గ్రామంలో విద్యార్థులందరూ విద్య, ఉద్యోగ, జ్ఞానములలో అభివృద్ధి చెంది జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని టీటీడీ వార్షిక సత్కార గ్రహీత, అర్చకులు కాళ్ళకూరి సూరి పండు ఆశీర్వదించారు.

వాడపల్లిలో వైసీపీకి షాక్.. టీడీపీలో చేరిన 50 కుటుంబాలు

* మాజీ ఎంపీటీసీ ఏపుగంటి వీరరాఘవులు ఆధ్వర్యంలో చేరికలు

ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 16: కోనసీమ తిరుమల వాడపల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. వాడపల్లి మాజీ ఎంపీటీసీ ఏపుగంటి వీరరాఘవులు ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంతోపాటు గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వాడపల్లిలో పెద్ద సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. తాను తొలిసారిగా శాసనసభ్యుడిగా పోటీ చేసినప్పటి నుంచి ప్రతి ఎన్నికకు ముందు వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రచారం ప్రారంభించడం ఆనవాయితీగా వస్తోందని గుర్తుచేశారు. స్వామివారి ఆశీస్సులతో కూటమి అభ్యర్థులు విజయాలు సాధిస్తారనే నమ్మకం ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు కొనసాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తే ట్రిపుల్ ఇంజిన్ సర్కారుతో గ్రామాలు, పట్టణాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి వేగవంతమవుతుందని చెప్పారు. జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీలు, వార్డు సభ్యుల స్థాయిలోనూ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలంటే కూటమి అభ్యర్థుల గెలుపునకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. 2029లోనూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలంటే అందరూ ఐక్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ముదునూరి వెంకటరాజు (గబ్బర్‌సింగ్), కరుటూరి నరసింహారావు, కాయల జగన్నాథం, కూసుంపూడిరామకృష్ణరాజుతోపాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదిత్య విశ్వవిద్యాలయంలో జనరేటివ్ ఏ.ఐ.వర్క్‌షాప్



గండేపల్లి, పెన్ పవర్, అక్టోబర్ 16: ఆదిత్య విశ్వవిద్యాలయం, బైటెక్సల్ సహకారంతో, జెన్ ఏ.ఐ.- మైక్రోసాఫ్ట్ బ్యాచ్‌కు చెందిన మొదటి సంవత్సరం ఏ.ఐ.ఎం.ఎల్. విద్యార్థుల కోసం "జెనరేటివ్ ఏ.ఐ: ఫౌండేషన్,అప్లికేషన్,అండ్ హ్యాక్ థాన్ రెడీనెస్" అనే అంశంపై ఒకరోజు వర్క్‌షాప్‌ను నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా.ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క ప్రాథమిక అంశాలు విద్యార్థులకు పరిచయం చేయడం, దాని ఆచరణాత్మక అనువర్తనాలను వివరించడం, అలాగే వాస్తవ ప్రపంచంలో సమస్యలకు వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి అవసరమైన జ్ఞానం మరియు నైపుణ్యాలను అందించడం ఈ వర్క్‌షాప్ ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో జనరేటివ్ ఏ.ఐ. ప్రాథమిక అంశాలు, దాని వివిధ అనువర్తనాలు, ఆలోచనల అభివృద్ధి మరియు సమస్యల పరిష్కారం కోసం ఏ.ఐ సాధనాల వినియోగం వంటి అంశాలను వివరించారు. ఇంటరాక్టివ్ సెషన్ మరియు ఆచరణాత్మక ఉదాహరణల ద్వారా విద్యార్థులు అభివృద్ధి చెందుతున్న ఏ.ఐ. సాంకేతికతల పై అవగాహన పొందారు. అలాగే, విద్యా ప్రాజెక్టులు, పరిశ్రమలలో వాటి వినియోగం మరియు హ్యాకథాన్‌లలో పాల్గొనడంలో వాటి ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. ఈ వర్క్‌షాప్‌లోబైటెక్సల్ టెక్నికల్ ట్రైనర్ దమ్మా మురళీధర్ నాయుడు సెషన్లను నిర్వహించారు. జనరేటివ్ ఏ.ఐ భావనలు, వాటి అనువర్తనాలు వివరిస్తూ, ఆచరణాత్మక అభ్యాసం, సృజనాత్మక ఆలోచనలు మరియు హ్యాకథాన్‌లకు సిద్ధమవడంపై వివరించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్-ఛాన్సలర్ డా. ఎం. బి. శ్రీనివాస్, ప్రో వైస్-ఛాన్సలర్ (ఇంజినీరింగ్ ఽ సైన్స్) డా. ఎ. రమేష్, ప్రో వైస్-ఛాన్సలర్ (అకడమిక్స్) డా. ఎస్. రమాశ్రీ, ఫ్రెష్‌మన్ విభాగం అసోసియేట్ డీన్ డా. ఎ. వనతి , మరియు ఫ్రెష్‌మన్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. బి. జ్యోతి , ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు

సరస్వతీ దేవి రూపంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ

* కోలంకలో అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

కాజులూరు, పెన్ పవర్, అక్టోబర్ 16: కాజులూరు మండలం కోలంక గ్రామంలో శుక్రవారం దుర్గాదేవి సరస్వతీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. సరస్వతీ దేవి అలంకరణలో కొలువుదీరిన దుర్గమ్మను దర్శించుకుని భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. ఆలయ పరిసరాలు భక్తుల రాకతో సందడిగా మారాయి. ఈ సందర్భంగా అమ్మవారిని కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు బొండా వెంకన్న, కోలంక సొసైటీ అధ్యక్షుడు బొండా వెంకట నరసింహ నాయుడు తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆదిత్య యూనివర్సిటీలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

* సిబ్బందితో సహపంక్తి భోజనంలో పాల్గొన్న డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి

గండేపల్లి, పెన్ పవర్,అక్టోబర్ 16 : గండేపల్లి మండలం సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీలో కొలువుదీరిన శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయం వద్ద శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని మామిడి తోటలో సిబ్బందికి సహపంక్తి భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బోధన, బోధనేతర సిబ్బందితో పాటు కార్యాలయ సిబ్బంది, ఆయాలు, అటెండర్లు తదితరులంతా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. మరుసటి రోజు నుంచి దసరా సెలవులు ప్రారంభం కానుండటంతో సిబ్బంది ఆనందోత్సాహాల మధ్య ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శేషారెడ్డి ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ వారితో కలిసి సహపంక్తి భోజనం చేయడంతో సిబ్బందిలో ఆనందం వెల్లివిరిసింది.

ఈ సందర్భంగా డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో సహపంక్తి భోజన సంప్రదాయానికి విశిష్టమైన స్థానం ఉందని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సిబ్బందిలో ఐక్యత, స్నేహభావం, పరస్పర అనుబంధాలను పెంపొందిస్తాయని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న సిబ్బందిని అభినందించారు. కార్యక్రమాలను ఎంతో ఉత్సాహంగా నిర్వహించిన వ్యాఖ్యాతలను ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం సిబ్బంది అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 18వ తేదీ ఆదివారం దుర్గాష్టమి సందర్భంగా దుర్గా హోమం నిర్వహించనున్నారు. ఈ నెల 20వ తేదీ విజయదశమి పర్వదినాన అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు శమీ పూజ నిర్వహించనున్నారు.

అలాగే శ్రీ షిర్డీ సాయిబాబా మహాసమాధి దినాన్ని పురస్కరించుకుని బాబావారికి పంచామృత అభిషేకం, విశేష పూజలు నిర్వహించనున్నారు.ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు విశేష పూజలు, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కుంకుమ పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, వివిధ విభాగాల అధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో "ఏరోఐఓటి 2026: ఐ ఓ టి, డ్రోన్స్ మరియు ఇంటెలిజెంట్ ఆటోమేషన్" అనే అంశంపై 5 రోజుల వర్క్ షాప్ నిర్వహణ

గండేపల్లి, పెన్ పవర్, అక్టోబర్ ,16: స్థానిక ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో సి ఎస్ ఇ (ఎ ఐ ఎమ్ ఎల్) విభాగం వారి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు స్పై ప్రో సెక్యూరిటీ సోల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ వారి సహకారంతో 2.12-10-2026 16-10-2026 ? " 2026 : 35, 5 ఆటోమేషన్"అను అంశము పై ఐదు రోజుల పాటు వర్క్ షాప్ నిర్వహిచామని కళాశాల చైర్మన్ డా॥ పరుచూరి కృష్ణారావు తెలియచేసారు.(ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ, తమ ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఇటువంటి నూతన టెక్నాలజీల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా తరగతి గది విద్యకు మరియు పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించడానికి ఇటువంటి అత్యాధునిక సాంకేతిక సదస్సులు ఎలా ఉపయోగపడతాయో అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. ఈ వర్క్షాప్లో భాగంగా స్పై ప్రో సెక్యూరిటి వారు విద్యార్థినీ, విద్యార్థులకు టెక్నాలజీల అనుసంధానంపై పట్టు సాధించడం: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూశ్రీ), మెకానికల్ ఆటోమేషన్ మరియు హార్డ్వేర్ ప్రోగ్రామింగ్ ను కలిపి సరికొత్త ఇంటెలిజెంట్ అప్లికేషన్లను ఎలా తయారుచేయాలో అనే అంశాలపై అవగాహన కలుగజేసారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. నరేష్ మాట్లాడుతూ, ప్రాక్టికల్ సెషన్స్ ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత, సమస్యల పరిష్కార నైపుణ్యాలు పెంపొందుతాయని, ఇది వారిని భవిష్యత్తు ఏఐ మరియు రోబోటిక్స్ రంగాలకు సిద్ధం చేస్తుందని వెల్లడించారు..ఈ కార్యక్రమం లో సి. ఎస్. ఇ. (ఎ ఐ ఎమ్ ఎల్) విభాగాధిపతి డా॥ ఎ. రాధాకృష్ణ మాట్లాడుతూ, ఇటువంటి వర్క్ షాప్లు ఆధునిక ఆటోమేషన్, మానవరహిత వైమానిక సాంకేతికతలపై అవగాహన పెంచుకోవడానికి ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయని తెలియజేస్తూ, రిసోర్స్ పర్సన్స్కి తమ అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమానికి ఫ్యాకల్టి కో అర్డినేటర్స్ గా శ్రీ టి.శేఖర్, శ్రీ ఎ.జనార్ధనరావు మరియు శ్రీమతి ఎ. సృజనాజ్యోతి లు వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ మానేజ్మెంట్ ఎం.వి. హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్, డైరక్టర్-అకడమిక్స్ డా॥ కె.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా॥ జి.నరేష్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం.

ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్16 : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం శుక్రవారం ప్రారంభించారు. సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యువత పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు సేవా పక్షం పేరుతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 15 యూనిట్లకు పైగా రక్తం సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కె లావణ్య మాట్లాడుతూ, రక్తదానం చేయడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని, శరీరంలో కొత్త రక్త కణాలు ఉత్పత్తి అవుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఏడాదికి కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలని అన్నారు. రక్తదానం చేసిన వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో రక్తదాతలు, హెడ్ సిస్టర్ జి. పరిమళ, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ పి. మధు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణలో జాప్యం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలి

రైస్ మిల్లర్లకు జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆదేశాలు

కాకినాడ, అక్టోబర్ 16 ,పెన్ పవర్: జిల్లాలో ఖరీఫ్ 2026--27 ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతంగా,పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ రైస్ మిల్లర్లను ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించుకునేలా అధికారులు, రైస్ మిల్లర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లోని విధాన గౌతమి సమావేశ మందిరంలో పౌరసరఫరాల సంస్థ, పౌరసరఫరాల శాఖ, ఇతర శాఖల అధికారులతో కలిసి జిల్లా రైస్ మిల్లుల యజమానులు, ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణకు సంబంధించి బ్యాంక్ గ్యారెంటీల సమర్పణ, ఒప్పందాల పూర్తి, గోనె సంచుల సరఫరా, మిల్లుల వద్ద ధాన్యం బస్తాలను దించేందుకు హమాలీల సంఖ్య పెంపు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం జరగకుండా రైస్ మిల్లర్లు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారెంటీలు సమర్పించడంతో పాటు ఒప్పంద ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన గోనె సంచులను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సూచించారు.రైస్ మిల్లుల వద్ద వాహనాల రద్దీ కారణంగా ధాన్యం రవాణాకు ఆటంకాలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, బస్తాలను వేగంగా దించేందుకు అవసరమైన హమాలీల సంఖ్యను పెంచాలని మిల్లర్లకు సూచించారు.ధాన్యం వాహనాలను త్వరితగతిన ఖాళీ చేయించడం ద్వారా రైతులు, రవాణాదారులు ఎదుర్కొనే ఇబ్బందులను తగ్గించవచ్చని పేర్కొన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతులు తమ పంటను విక్రయించుకునేలా ధాన్యం సేకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జేసీ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ధాన్యం సేకరణను పారదర్శకంగా, జాప్యం లేకుండా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం. ఆనందరావు,జిల్లా పౌరసరఫరాల అధికారి టి. ప్రసన్నలక్ష్మీదేవి,డీసీవో శ్రీనివాసరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వీ.టి. రామారావు, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు నున్న రామకృష్ణ, రైస్ మిల్లుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం మున్సిపాలిటీ కి తొలిరోజు ఒకే ఒక నామినేషన్.

ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 16: ఏలేశ్వరం మున్సిపాలిటీకి జరుగుతున్న ఎన్నికలకు తొలి రోజు ఒకే ఒక నామినేషన్ దాఖలయింది అని కమిషనర్ ఏ. ఎన్. జ్ఞాన ప్రకాష్ శుక్రవారం తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన విధంగా 28 వార్డులు ఉన్న మున్సిపాలిటీలో 28 వార్డు కౌన్సిలర్లు, ఒక చైర్పర్సన్ పదవులకు నామినేషన్ల ప్రక్రియ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ప్రారంభమైంది. తొలి రోజు బిసి మహిళ రిజర్వ్డ్ 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థినిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పైల విజయకుమార్ భార్య సంతోషి కుమారి నామినేషన్ దాఖలు చేశారు. రాష్ట్ర రాష్ట్ర ఎన్నికల కమిషన్ 16, 17 ,18 మూడు రోజులు ఉదయం 11 గంటల నుండి మూడు గంటల వరకు మాత్రమే గడువు ఇచ్చింది. ఇక మిగిలిన రెండు రోజుల్లో నామినేషన్ల ప్రక్రియకు తొర తొక్కిడి వచ్చే అవకాశం ఉంది.

భక్తులతో కిటకిటలాడుతున్న వెంకటేశ్వరస్వామి క్షేత్రం

- తెలుగు రాష్ట్రాల నుంచి వేలాదిగా తరలివస్తున్న భక్తులు
- తెల్లవారుజాము నుంచే పెరిగిన రద్దీ
- ఆలయ పరిసరాలను పరిశీలించిన నల్ల సూర్య చక్రధర్‌రావు

ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 16: కోనసీమలోని ప్రసిద్ధ వెంకటేశ్వరస్వామి క్షేత్రానికి భక్తులు పోటెత్తుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివస్తుండటంతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది. శనివారం తెల్లవారుజాము నుంచే భక్తుల రాక పెరగడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.

తెల్లవారుజాము నుంచే భక్తుల సందడి

వెంకటేశ్వరస్వామి దర్శనం కోసం భక్తులు వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకుంటున్నారు. కుటుంబ సమేతంగా విచ్చేస్తున్న భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. భక్తుల రాక పెరుగుతుండటంతో ఆలయ పరిసరాల్లో రద్దీ నెలకొంది. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు భక్తులు ఆసక్తి చూపుతున్నారు. రోజురోజుకూ క్షేత్రానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఏర్పడింది.

ఆలయ పరిసరాల పరిశీలన

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నల్ల సూర్య చక్రధర్‌రావు శుక్రవారం ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. క్షేత్రానికి వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్న లక్ష్యంతో ఆయన పర్యటించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యమివ్వాల్సిన అవసరాన్ని గుర్తించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలే లక్ష్యం ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు అందించడం తన ప్రధాన లక్ష్యమని నల్ల సూర్య చక్రధర్‌రావు పేర్కొన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ పరిసరాల్లో అవసరమైన సౌకర్యాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్రానికి వచ్చే భక్తులు స్వామివారిని ప్రశాంతంగా దర్శించుకునేలా అనుకూల వాతావరణం కల్పించడం ముఖ్యమని తెలిపారు.

తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్న నేపథ్యంలో ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం ప్రాధాన్యాంశాలుగా మారాయి. భక్తుల రద్దీని సమర్థంగా నిర్వహిస్తూ వారికి మెరుగైన వసతులు అందుబాటులోకి తీసుకురావడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. గమనిక: ఈ కథనాన్ని మీరు అందించిన వివరాల ఆధారంగా విస్తరించాను. నిర్ధారణ లేని ఏర్పాట్లు, అధికారుల ప్రకటనలు లేదా అదనపు సంఘటనలను వాస్తవాలుగా చేర్చలేదు. ఆలయం పూర్తి పేరు, నల్ల సూర్య చక్రధర్‌రావు హోదా, ఆయన పరిశీలనలో గుర్తించిన అంశాలు అందిస్తే మరింత విస్తృతమైన స్థానిక దినపత్రిక కథనంగా రూపొందించగలను.

కాకినాడలో అక్టోబర్ 18న 'రాగా దాండియా ఉత్సవ్ 2.0'

కాకినాడ, పెన్ పవర్ అక్టోబర్ 16: దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా వేగా జ్యువెలర్స్ ఆధ్వర్యంలో వీ వైబ్ సంస్థ సహకారంతో అక్టోబర్ 18వ తేదీ ఆదివారం సాయంత్రం 7 గంటల నుంచి కాకినాడ నాగమల్లితోటి జంక్షన్‌లోని ద్వారంపూడి ఫంక్షన్ హాల్‌లో 'రాగా దాండియా ఉత్సవ్ 2.0' నిర్వహించనున్నారు. ముఖ్య అతిథులుగా వనమాడి వెంకటేశ్వరరావు, పంతం వెంకటేశ్వరరావు (పంతం నానాజీ) హాజరుకానున్నారు. బిగ్‌బాస్ ఫేమ్ ఉదయ్ మాస్టర్ డ్యాన్స్ టీమ్ ప్రత్యేక ప్రదర్శనలు, డీజేల సంగీతం, పంజాబీ ధోల్ వాయిద్యాలు, దాండియా, గర్బా నృత్యాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఫుడ్ స్టాల్స్, మాక్‌టైల్ కౌంటర్లు, ఫేస్ పెయింటింగ్, సంప్రదాయ పోటీలు, ఫొటో బూత్‌లను ఏర్పాటు చేయనున్నారు. నగర ప్రజలు, యువతీయువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని వేగా జ్యువెలర్స్ మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ వనమ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుధాకర్ వనమ కోరారు.

శ్రీ వన దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలి.

-మహా అన్నదాన కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సంపర సుధాకర శ్రీ వినాయకవర్మ.

కిర్లంపూడి, పెన్ పవర్, అక్టోబర్ 16: శ్రీ వన దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ అన్నారు. మండల కేంద్రమైన కిర్లంపూడి నుండి రాజుపాలెం వెళ్లే దారిలో వేంచేసియున్న శ్రీ వనదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ, వెంకటవేణి దంపతులు ఆర్థిక సౌజన్యంతో జ్ఞాని మహార్జుని, వెంకీరాజ మౌర్య, క్రిష్ సహకారంతో పాటు సంపరాస్ యాక్టీవ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంపరాస్ ఏసియా లిమిటెడ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఆలయానికి చేరుకున్న సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ సభ్యులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి

ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. అన్నదానం మహాదానమనే భావనతో భక్తులకు అన్నప్రసాదం అందించడం ఎంతో సంతోషకరమైన విషయమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక భావనతో పాటు సేవాగుణాన్ని పెంపొందిస్తాయని సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ పేర్కొన్నారు. శ్రీ వనదుర్గా దేవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సంపర సుధాకర్ శ్రీ వినాయక వర్మను ఘనంగా సన్మానించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదములు స్వీకరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు చర్యలు తీసుకున్నారు.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో పారదర్శకతకు పెద్దపీట

- రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ.. నిబంధనలపై పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలి
- కలెక్టర్ హరేంధిర ప్రసాద్

కాకినాడ, పెన్ పవర్, అక్టోబర్ 16: జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను పారదర్శకంగా, నిష్పాక్షికంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు నియమితులైన రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల విధులు, బాధ్యతలు, ప్రవర్తనా నియమావళి, రికార్డుల నిర్వహణ, ఎన్నికల సామగ్రి స్వీకరణ, భద్రపరచడం, పంపిణీ తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ నుంచి నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా రూపకల్పన, పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశలో ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. నామినేషన్ల పరిశీలనలో అభ్యర్థుల అర్హతలు, అనర్హతలకు సంబంధించిన నిబంధనలను అనుసరించి నిర్ణయాలు తీసుకోవాలని, సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, చెరిగిపోని సిరా, పోలింగ్ ఫారాలు, రిజిస్టర్లు తదితర ఎన్నికల సామగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. చెక్‌లిస్ట్ ప్రకారం సామగ్రిని పరిశీలించి, ప్రతి పోలింగ్ కేంద్రానికి అవసరమైన వస్తువులు పూర్తిస్థాయిలో చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిటర్నింగ్ అధికారులకు సంబంధించిన హ్యాండ్‌బుక్‌లను ఎంపీడీవో కార్యాలయాల నుంచి సేకరించి అందజేయడంతో పాటు, వాటిలోని సూచనలు, ఎన్నికల సంఘం తాజా ఆదేశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో అధికారులు నిష్పాక్షికంగా వ్యవహరించాలని, ఏ అభ్యర్థికి లేదా రాజకీయ పార్టీకి అనుకూలంగా పనిచేయరాదని కలెక్టర్ సూచించారు. నియమావళి ఉల్లంఘనలపై అందే ఫిర్యాదులను నిర్దేశిత విధానంలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టి, ఓటర్లపై ఒత్తిడి, ప్రలోభాలు, ఇతర ఆటంకాలు లేకుండా పర్యవేక్షించాలన్నారు. పోలింగ్ సిబ్బందికి రెండు దఫాలుగా శిక్షణ అందించి, వారికి కేటాయించిన విధులపై స్పష్టత కల్పించాలని తెలిపారు. ఓట్ల లెక్కింపు సమయంలోనూ పారదర్శకత పాటిస్తూ అవసరమైన రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవోలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల నిర్వహణలో చిన్నపాటి నిర్లక్ష్యానికి కూడా తావివ్వకుండా చట్టబద్ధత, పారదర్శకత, నిష్పాక్షికత, సమయపాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఓటరు స్వేచ్ఛగా తన ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణాన్ని కల్పించి ప్రజాస్వామ్య ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం పెంపొందించేలా అధికారులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ కుమారి ప్రియ, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, ఆర్డీవో ఎస్. మల్లిబాబు, జెడ్పీ డిప్యూటీ సీఈవో శ్రీలత, ఎంపీడీవోలు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా స్కాలర్షిప్ లకు దరఖాస్తుల ఆహ్వానం.

పూరించిన దరఖాస్తు నవంబర్ 10లోగా అందజేయాలి.

ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 16: ప్రతిభ ఉండి ఆర్థికంగా వెనకబడి ప్రభుత్వ,ఇతర ఆర్థిక సహాయం లభించని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు అందించాలని ఉద్దేశంతో, అమెరికాలో స్థిరపడిన ఎన్నారై చెక్కపల్లి రమేష్ ట్రస్టీగా ఉండి 2012-2013 సంవత్సరం నుండి ప్రతిభ స్కాలర్షిప్ ట్రస్ట్ ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. అయితే 2026 -2027 సంవత్సరంలో, ఎన్ ఈ ఈ టి/, జె ఈ ఈ/, ఈ ఏ పి సి ఈ టి లో 10,000 లోపు ర్యాంక్ లతో మెడిసిన్, ఇంజనీరింగ్ కోర్సుల్లో జాయిన్ అగుటకు, ఆర్థికంగా బాగా వెనుకబడిన, మెరిట్ కలిగి, వేరే ఏ సహాయము అందనటువంటి విద్యార్థులను ఎంపిక చేసి,ట్రస్ట్ ద్వారా ఉపకార వేతనం అందజేస్తారు. ఆ కోర్సులో తదుపరి సంవత్సరాలు కూడా అదే ప్రతిభ కొనసాగిస్తే చివరి సంవత్సరం వరకు ఉపకార వేతనం అందజేయబడుతుంది. దరఖాస్తులను ఈ కింది తెలిపిన ఫోన్ నెంబర్ల నుండి వాట్సప్ ద్వారా పొందవచ్చు. పూర్తిచేసిన దరఖాస్తులను వరుపుల తమ్మయ్య బాబు, శ్రీ గణపతి వెంకట సాయి బ్యాంకర్స్ , ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఏలేశ్వరం-533429. అనే చిరునామాకు పంపించాలని ట్రస్ట్ కార్యదర్శి ఎం డి ఇబ్రహీం ఖాన్, శిష్టా శివరామ మూర్తి, పొన్నాడ జోగిరాజు లు తెలియజేశారు. ఇతర వివరములకు 9951367872, 9948417174, 8341951216, 8328095686 నెంబర్ల ను సంప్రదించగలరు. దరఖాస్తులను ఈ క్రింది లింకు ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు. https://acrobat.adobe.com/id/urn:aaid:sc:AP:508599d8-1947-4eaa-9f64-159656557786.

దరఖాస్తు చేరవలసిన చివరి తేదీ:10-11-2026.

ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

పిఠాపురంలో స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాల్, పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ బిందు మాధవ్

కాకినాడ, పెన్ పవర్, అక్టోబర్ 16: స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, పోలీసు అధికారులను ఆదేశించారు. ఓటర్లు ఎలాంటి భయం, ఒత్తిడికి గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిఠాపురం మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణలో భాగంగా శుక్రవారం ఎస్పీ పిఠాపురంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం రథాలపేట, ఇందిరానగర్, పిఠాపురం అగ్రహారం ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి క్యూలైన్లను క్రమబద్ధీక రించాలని, వృద్ధులు,మహిళలు, దివ్యాంగులకు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఘర్షణలు, బెదిరింపులు, ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో నిరంతరం నిఘా ఉంచాలని, సమస్యాత్మక పరిస్థితులు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. పోలీసు, ఎన్నికల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, విధుల్లో ఉన్న సిబ్బంది సమయపాలన పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖ సిద్ధంగా ఉందని ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగేలా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

పాపాయమ్మపేటలో వైభవంగా సామూహిక సరస్వతీ దేవి పూజలు

200 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం

కాజులూరు, పెన్ పవర్, అక్టోబర్ 16: కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామ పరిధిలోని పాపాయమ్మపేట శ్రీ సీతారామ లక్ష్మణ హనుమ మందిరంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సామూహిక సరస్వతీ దేవి పూజా మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శరన్నవరాత్రుల ఆరో రోజు మూలా నక్షత్రాన్ని పురస్కరించు కొని సరస్వతీ దేవి అవతారంలో అమ్మవారిని పూజించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ముత్తయిదువులు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక సరస్వతీ దేవి పూజలు,కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. చిట్నీడి సత్తిరాజు మాస్టర్,పద్మజ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించింది. విద్యార్థులు విద్యాబుద్ధులు, జ్ఞానసంపదతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భక్తులు సరస్వతీ దేవిని ప్రార్థించారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులు,విద్యార్థులకు అన్నసమారాధన నిర్వహించి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దాసరి వీర వెంకట సత్యనారాయణ,అత్తిలి వెంకటరమణ, జోగి వెంకటేశ్వరరావు, త్రిమూర్తులు తదితరులతో పాటు గ్రామానికి చెందిన భక్తులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ ఆసరా పథకం ద్వారా 13 కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

రామచంద్రపురం, పెన్ పవర్, అక్టోబర్16:జనసేన పార్టీ రామచంద్రపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు, పోలిశెట్టి లక్ష్మీసుబ్బారావు మెమోరియల్ ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఆసరా పథకం ద్వారా 13 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పవన్ కల్యాణ్ స్ఫూర్తితో గురువారం చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా కే.గంగవరం మండలంలో ఎనిమిది కుటుంబాలకు, రామచంద్రపురం మండలంలో మూడు కుటుంబాలకు, కాజులూరు మండలం శలపాక గ్రామంలో మోర్త ఆనందరావు,మోకన జయ ఆయుష్ చంద్ర ప్రకాష్ ల రెండు కుటుంబాలకు సహాయం అందించారు. ఆయా గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ట్రస్ట్ కోఆర్డినేటర్ గుబ్బల శ్రీనివాస్, కే.గంగవరం మండల అధ్యక్షుడు చిర్రా రాజకుమార్, పోలిశెట్టి పెదబాబు పరామర్శించి నిత్యావసర సరుకులు అందజేశారు. బాధిత కుటుంబాలకు అండగా నిలవడమే లక్ష్యంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు సబ్ జైలును తనిఖీ నిర్వహించిన వై శ్రీలక్ష్మి.

కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, అక్టోబర్, 16:జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వై శ్రీలక్ష్మి శుక్రవారం ప్రత్తిపాడు ఉపకారాగారాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీలో భాగంగా ముద్దాయి లందరికీ న్యాయవాదులు ఉన్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.మీకు ఎటువంటి ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులు పెట్టిన తెరిచి చూసి ఫిర్యాదులు ఏమీ లేవని సంతృప్తి వ్యక్తపరిచారు. ముద్దాయిలకు వండిన ఆహారంను పరీక్షించి చూసినారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్స్ పిల్లి బలరాముడు కొప్పిశెట్టి శ్రీనివాస్, ఆడారి సుగుణ, పారా లీగల్ వాలంటీర్ ఈసరపు నాగ దుర్గ పాల్గొన్నారు.

అన్ని స్థానాల్లోనూ కాంగ్రెస్ పోటీ

- శనివారంలోగా అభ్యర్థులంతా నామినేషన్లు దాఖలు చేయాలి
- కాంగ్రెస్ నేతలు జి.వి. హర్షకుమార్, ఎం.ఎం. పల్లంరాజు పిలుపు

కాకినాడ, పెన్ పవర్, అక్టోబర్ 16: కాకినాడ జిల్లాలో జరగనున్న మున్సిపల్, మండల పరిషత్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపుతామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీ జి.వి. హర్షకుమార్,మాజీ మంత్రి ఎం.ఎం.పల్లంరాజు వెల్లడించారు.పోటీ చేయాలనుకునే అభ్యర్థులంతా శనివారంలోగా నామినేషన్లు దాఖలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.శుక్రవారం కాకినాడలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఎం.ఎం. పల్లంరాజు ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు అధ్యక్షతన కాంగ్రెస్ ఇన్‌చార్జీలు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లంరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పాలనలో ప్రజలు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని స్థానాల్లోనూ అభ్యర్థులను పోటీలో నిలపాలని పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.మాజీ ఎంపీ, ఎన్నికల పరిశీలకుడు జి.వి. హర్షకుమార్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. 'సర్' ప్రక్రియ పేరుతో సుమారు 13 కోట్ల ఓట్లను తొలగించారని ఆరోపించారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేస్తారని వ్యాఖ్యానించారు.వైఎస్సార్‌సీపీ, కూటమి పార్టీలకు ఓటు వేసినా ఆ ఓటు బీజేపీకే వెళ్తుందనే విషయాన్ని ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. బియ్యం, వంటనూనెతో పాటు ఇతర నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు అన్ని స్థానాల్లో అభ్యర్థులు శనివారంలోగా నామినేషన్లు దాఖలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మల్లిపూడి రాంబాబు, ఆకుల లలిత, చెక్కా నూకరాజు, మలకల సూరిబాబు, పిల్లి చిన్నా తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేటలో వైభవంగా సామూహిక కుంకుమ పూజలు

జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 16: విజయదశమి శరన్నవరాత్రుల సందర్భంగా జగ్గంపేట దేవి సెంటర్ లో వెలసిన శ్రీ లలితా భువనేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రులలో భాగంగా ఆరవ రోజు మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని అమ్మవారు సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లని వస్త్రధారణలో, చేతిలో వీణతో సాక్షాత్తు చదువుల తల్లిగా దర్శనమిస్తున్న అమ్మవారిని చూసి భక్తులు పులకించిపోయారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సామూహిక కుంకుమ పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించారు. ఈ పూజల్లో సుమారు 225 మంది మహిళా భక్తులు పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన చేశారు. ఆలయ అర్చకులు మామిళ్లపల్లి రామకృష్ణ, వారి కుమారుడు అయ్యప్ప ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి. ప్రతి సంవత్సరం మాదిరిగానే భక్తులకు అవసరమైన పూజా సామాగ్రిని ఆలయ కమిటీ వారు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వంశపారంపర్య ధర్మకర్తలు నాళం గోపి, నాళం సూరిబాబు, తాంగ్రోతు వెంకట రమణ, లక్ష్మణరావు, సోమసుందరం, పెండెం జయరాం, కేసుబోయిన చిన్ని, బీర్వాల చిన్నా, ఇమ్మెళ్ల రాజు, కొండపల్లి రామ్మూర్తి, జ్యోతి, వైభోగుల కొండబాబు యాదవ్ తదితర కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం

జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 16: మండలంలోని ఇర్రిపాక గ్రామ సచివాలయంలో శుక్రవారం సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం నిర్వహించారు. జగ్గంపేట మండలం వ్యవసాయ అధికారి ఎస్.నరసింహం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జగ్గంపేట ఏడీఏ జి.శ్రీనివాస్ హాజరయ్యారు. ఎలుకల నివారణకు తయారు చేయవలసిన మందు కోసం రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతులకు ఎలుకల నివారణ మందును ఉచితంగా అందజేశారు. రైతులంతా సామూహికంగా ఈ మందును ఉపయోగిస్తే ఎలుకలు ఉధృతి తగ్గించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

అంబాజీపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం.

అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్ 16: మండల కాంగ్రెస్ పార్టీ సమావేశం మండల అధ్యక్షులు దొమ్మేటి వినోద్ కుమార్ అధ్యక్షతన జరిగింది. రానున్న జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థులను పెట్టాలని సమావేశంలో నిర్ణయం చేయడమైనది. ఈ సమావేశంలో ఎఐసిసి సభ్యులు జంగా గౌతమ్, పిసిసి మెంబర్లు మంచవరపు శివన్నారాయణ, ములపర్తి మోహన్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లి వెంకట రమణ, జిల్లా ఉపాధ్యక్షులు వాకపల్లి రాంబాబు, మహ్మద్ ఇస్మాయిల్, అబీబ్, పితాని నరసింహ మూర్తి, కొల్లు సరోజిని తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ బాల త్రిపుర సుందరి దేవి.

ఆలమూరు,పెన్ పవర్ అక్టోబర్ 16:శ్రీ హరి హర మహా క్షేత్రమైన ఆలమూరు మండలం మడికిలో కొలువైయున్న శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి సమేత శ్రీ సోమేశ్వర స్వామి వారి ఆలయంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి కుంకుమ పూజలు ఆరో రోజుకు చేరుకున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన శుక్రవారం అమ్మవారి జన్మ నక్షత్రమైన మూల నక్షత్రం పురస్కరించుకుని, చదువులకు, బుద్ధికి అధిదేవత అయిన శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చక స్వామి కాళ్ళకూరి కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే వేడుకల్లో భాగంగా ప్రత్యేక కుంకుమ పూజలు ప్రారంభమయ్యాయి. చేతిలో వీణాధారై, జ్ఞానప్రదాయినిగా దర్శనమిచ్చిన సరస్వతీ దేవిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. చిన్నారులతో పాటు విద్యార్థులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మహా మంగళహారతులతో ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో మార్మోగింది.

పాత్రికేయుల పై దాడులు దుర్మార్గపు చర్య.

-జనసేన ఎన్.ఆర్.ఐ. నేత మేకల నాగేశ్వరరావు

కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, అక్టోబర్,16: పాత్రికేయులపై దాడులు దుర్మార్గపు చర్యఅని ప్రజాస్వామ్యవాదులు ప్రతి ఒక్కరూ పాత్రికేయులపై దాడులను తీవ్రంగా ఖండించాలని జనసేన పార్టీ ఎన్నారై నేత మేకల నాగేశ్వరావు అన్నారు. ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామంలో ప్రజాశక్తి దినపత్రిక విలేకరి సిగిరెడ్డి రమేష్‌పై పశువుల మాఫియా సభ్యులు దాడికి పాల్పడటాన్ని జనసేన ఎన్.ఆర్.ఐ. నాయకుడు మేకల నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. సమాజంలో జరుగుతున్న అక్రమాలను వెలుగులోకి తెస్తూ, నిజాలు రాస్తున్న జర్నలిస్టులపై భౌతిక దాడులకు దిగడం హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు.

?ఈ ఘటనకు సంబంధించి మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ లంపకలోవ గ్రామంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, డీ-పట్టా భూమిలో గోశాల పేరుతో అక్రమంగా శాశ్వత కట్టడాలు చేపడుతున్నారని తెలిపారు.కాకినాడ, రాజమండ్రి ప్రాంతాలకు చెందిన పశువుల మాఫియాకు చెందిన మాగాపు గణపతి, భరత్ అనే ఇద్దరు వ్యక్తులుతో పాటు స్థానిక వ్యక్తులు స్థానిక వ్యక్తులు మరో ఇద్దరు కలిసి లంపకలోవ గ్రామానికి వచ్చి జర్నలిస్టు రమేష్‌పై దాడికి పాల్పడ్డారని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన పత్రికా రంగాన్ని భయభ్రాంతులకు గురిచేసేలా రౌడీయిజం చేయడం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరానిదన్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత రెవెన్యూ, పోలీసు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం, మౌనం వహించడంపై ఆయన తీవ్ర ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అధికారుల ఉదాసీన వైఖరి మాఫియాకు మరింత బలం చేకూరుస్తోందని హెచ్చరించారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి, దాడికి పాల్పడిన నిందితులు మాగాపు గణపతి, భరత్‌లపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే అక్రమ కట్టడాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పాత్రికేయుడు రమేష్ కు రక్షణ కల్పించాలని మేకల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇళ్ల అప్పారావు, కొప్పన నాని, పండు, తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెంలో వైభవంగా భవానీల అమ్మవారి దీపం ఊరేగింపు

సరస్వతీ దేవి పూజల అనంతరం పురవీధుల్లో భక్తిశ్రద్ధలతో ప్రదక్షిణలు

రావులపాలెం పెన్ పవర్ అక్టోబర్ 16:నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం రావులపాలెంలో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని భవానీలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా సరస్వతీ దేవి పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అనంతరం అమ్మవారి దీపాన్ని తీసుకుని పురవీధుల్లో ఊరేగింపు చేపట్టారు. అమ్మవారి దీపాన్ని భక్తిపూర్వకంగా చేతబూనిన భవానీలు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా ముందుకు సాగారు. ఈ సందర్భంగా అమ్మవారి నామస్మరణలు, భక్తి గీతాలతో పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో భవానీలు భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు.నవరాత్రి మహోత్సవాల సందర్భంగా అమ్మవారి ఆరాధన, దీపారాధన, ఊరేగింపు కార్యక్రమాలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించాయి. అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలని భవానీలు ప్రార్థిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. రావులపాలెం పురవీధుల్లో సాగిన ఈ ఊరేగింపు భక్తులను ఆకట్టుకుంది.

స్థానిక ఎన్నికల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు!

- అభ్యర్థుల ఎన్నికల ఖర్చులపై ప్రత్యేక నిఘా
- ఓటర్లకు నగదు, మద్యం, బహుమతులు పంపిణీ చేస్తే చట్టపరమైన చర్యలు
- సర్పంచ్, వార్డు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులకు వ్యయ పరిమితులు
- ప్రచార ఖర్చులను రోజువారీగా నమోదు చేయాల్సిందే
- ప్రభుత్వ వనరులను ఎన్నికల ప్రచారానికి వినియోగించరాదు
- స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలకు సహకరించాలి
- కలెక్టర్ కె. దినేష్ కుమార్

గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ అక్టోబర్ 16 :స్థానిక సంస్థల ఎన్నికల్లో నిబంధనలు ఉల్లంఘించినా, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసినా చట్టపరమైన చర్యలు తప్పవని పోలవరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. దినేష్ కుమార్ హెచ్చరించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన వ్యయ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారానికి వెచ్చించే ప్రతి రూపాయికి లెక్కలు చూపాలని, నామినేషన్ దాఖలు చేసిన నాటి నుంచి ఫలితాల ప్రకటన వరకు ఖర్చుల వివరాలను రోజువారీగా నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని శు క్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

అభ్యర్థుల ఖర్చులకు పరిమితులు ఇవే!

రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ప్రచార వ్యయానికి పరిమితులు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. 10 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థి గరిష్ఠంగా రూ.4 లక్షలు, వార్డు సభ్యుడి అభ్యర్థి రూ.లక్ష వరకు ఖర్చు చేయవచ్చన్నారు. 10 వేలలోపు జనాభా ఉన్న గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థికి రూ.2.50 లక్షలు, వార్డు సభ్యుడికి రూ.60 వేల వరకు వ్యయ పరిమితి ఉన్నట్లు వివరించారు. ఎంపీటీసీ అభ్యర్థికి రూ.4 లక్షలు, జెడ్పీటీసీ అభ్యర్థికి రూ.8 లక్షల వరకు పరిమితులు పేర్కొన్నారు. అయితే అభ్యర్థులు తమ స్థానాలకు వర్తించే తుది వ్యయ పరిమితులను రాష్ట్ర ఎన్నికల సంఘం తాజా ఉత్తర్వులు, సంబంధిత ఎన్నికల అధికారుల ద్వారా నిర్ధారించుకోవాలని సూచించారు.

ప్రతి రూపాయికీ లెక్క చూపాల్సిందే!

ఎన్నికల ప్రచారంలో ఖర్చు చేసే ప్రతి రూపాయిని అభ్యర్థులు నిర్దేశిత రిజిస్టర్‌లో నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నామినేషన్ దాఖలు చేసిన తేదీ నుంచి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ప్రచార వాహనాలు, కరపత్రాలు, బ్యానర్లు, సభలు, సమావేశాలు, ఇతర ప్రచార సామగ్రికి సంబంధించిన ఖర్చులను రోజువారీగా నమోదు చేయాలన్నారు. ఆయా ఖర్చులకు సంబంధించిన బిల్లులు, రశీదులను భద్రపరచాలని సూచించారు. ఎన్నికల వ్యయ ఖాతాలను సంబంధిత ఎన్నికల అధికారులకు నిర్ణీత గడువులోగా సమర్పించాల్సి ఉంటుందన్నారు. పంచాయతీరాజ్ ఎన్నికలకు వర్తించే నిబంధనల ప్రకారం ఫలితాల ప్రకటన నుంచి 45 రోజుల్లోగా వ్యయ ఖాతాలను సమర్పించాలని తెలిపారు.

ఓటర్లను ప్రలోభపెడితే చర్యలు తప్పవు

ఎన్నికల్లో ఓటర్లను ఆకర్షించేందుకు నగదు, మద్యం, బహుమతులు, నిత్యావసర వస్తువులు లేదా ఇతర ప్రయోజనాలను పంపిణీ చేయడం చట్టవిరుద్ధమని కలెక్టర్ హెచ్చరించారు. ఓటుకు ప్రతిఫలంగా డబ్బు, వస్తువులు ఇవ్వడం, స్వీకరించడం నిషేధమన్నారు. ఎన్నికల అక్రమాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా బృందాలు, సంచార తనిఖీ బృందాలు తనిఖీలు నిర్వహిస్తాయని తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే ఘటనలు ఎక్కడైనా గుర్తిస్తే వెంటనే సంబంధిత ఎన్నికల అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

ప్రభుత్వ వనరులను ప్రచారానికి వాడొద్దు

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న ప్రాంతాల్లో ప్రభుత్వ వాహనాలు, కార్యాలయాలు, అతిథి గృహాలు, ప్రభుత్వ సిబ్బంది, ప్రజాధనంతో నిర్వహించే వనరులను ఎన్నికల ప్రచారానికి వినియోగించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం నిబంధనలకు విరుద్ధమన్నారు. కొత్త పథకాల ప్రకటనలు, ఓటర్లను ప్రభావితం చేసే ప్రయోజనాల పంపిణీ, శంకుస్థాపనలు, అభివృద్ధి పనుల ప్రకటనల విషయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

సభలు, ర్యాలీలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి

ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించే బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ధ్వనివర్ధకాల వినియోగానికి సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ధ్వనివర్ధకాల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధ నిబంధనలను పాటించాలన్నారు. ప్రైవేటు ఇళ్లు, ప్రహరీలు, భవనాలపై యజమానుల అనుమతి లేకుండా ప్రచార ఫ్లెక్సీలు, పోస్టర్లు ఏర్పాటు చేయరాదన్నారు. ప్రభుత్వ, ప్రజా ఆస్తులపై ప్రచార సామగ్రి ఏర్పాటు విషయంలో ఎన్నికల సంఘం నిబంధనలను ఉల్లంఘించరాదని హెచ్చరించారు.

కులమతాల పేరుతో ఓట్లు అడగరాదు

ఎన్నికల ప్రచారంలో కులం, మతం, భాష ఆధారంగా ఓట్లు అభ్యర్థించడం, వర్గాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేలా ప్రసంగించడం నిషేధమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రార్థనా స్థలాలను ఎన్నికల ప్రచార వేదికలుగా ఉపయోగించరాదన్నారు. రాజకీయ ప్రత్యర్థులపై నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత దూషణలకు పాల్పడకుండా ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రచారంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలి

స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోందని కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పూర్తిస్థాయిలో పాటించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలకు తావులేకుండా ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యమే లక్ష్యం!

- గిరిజన ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటీపై ప్రత్యేక దృష్టి
- 'అడవి తల్లి బాట' ద్వారా 34 రహదారుల ఏర్పాటుకు చర్యలు
- జిల్లాలో అత్యంత కొండ ప్రాంతాల్లో ఉన్న 51 గ్రామాల గుర్తింపు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 129 గ్రామాలకు రహదారులు
- పెండింగ్ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి
- మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు
- అధికారులకు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ దిశానిర్దేశం

గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, అక్టోబర్ 16:పోలవరం జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ స్పష్టం చేశారు. అభివృద్ధికి దూరంగా ఉన్న గిరిజన ఆవాసాలకు రహదారి అనుసంధానం కల్పించడం ద్వారా విద్య, వైద్యం, రవాణా తదితర ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా కొండలు, అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీలకు కనీస మౌలిక సదుపాయాలు అందించేందుకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం రంపచోడవరంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్‌తో కలిసి వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, ఏపీఈపీడీసీఎల్, గ్రామీణ నీటి సరఫరా విభాగం, గృహ నిర్మాణ శాఖల ఎస్ఈలు, ఈఈలు, డీఈఈలు, ఏఈఈలతో శాఖలవారీగా అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు.

129 గ్రామాలకు రహదారులు.. ప్రణాళికాబద్ధంగా చర్యలు!

ఈ సందర్భంగా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి సౌకర్యం లేని గిరిజన ఆవాసాలను గుర్తించి, వాటికి రోడ్డు కనెక్టివిటీ కల్పించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జిల్లాలోని 129 గ్రామాలకు రహదారులు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే 'అడవి తల్లి బాట' కార్యక్రమం ద్వారా 34 రహదారుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. జిల్లాలో అత్యంత క్లిష్టమైన కొండ ప్రాంతాల్లో ఉన్న 51 గ్రామాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు అవసరమైన ప్రతిపాదనలు, అనుమతులు, ఇతర సాంకేతిక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.

అటవీ భూముల సమస్యలపై ప్రత్యేక ఆరా!

మారుమూల గ్రామాలకు రహదారుల నిర్మాణంలో ఎదురవుతున్న అటవీ భూముల సమస్యలపై కలెక్టర్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రహదారుల ఏర్పాటుకు ఎంత అటవీ భూమి అవసరమవుతుంది? సంబంధిత అనుమతుల పరిస్థితి ఏమిటి? అనే అంశాలపై ఆరా తీశారు. రహదారి నిర్మాణాలకు సంబంధించిన అడ్డంకులను గుర్తించి, సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పీవీటీజీ, నాన్ పీవీటీజీ గిరిజన ఆవాసాల జాబితాలను ఏ సర్వే ఆధారంగా రూపొందిస్తున్నారనే విషయంపై అధికారుల నుంచి వివరణ కోరారు.

మంజూరైన పనులు ఎన్ని?.. పూర్తయినవి ఎన్ని?

పంచాయతీరాజ్, పీఏయూ ఇంజనీరింగ్, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్, రోడ్లు భవనాల శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులపై కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖలకు మంజూరైన రహదారులు, మౌలిక వసతుల పనులు ఎన్ని? ఇప్పటివరకు పూర్తయినవి ఎన్ని? ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులు ఎన్ని? అనే వివరాలను శాఖలవారీగా అడిగి తెలుసుకున్నారు. గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఎంతవరకు అమలయ్యాయనే అంశాన్ని కూడా పరిశీలించారు. అభివృద్ధి పనుల అమలులో జాప్యానికి గల కారణాలను గుర్తించి, వాటిని అధిగమించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంజూరైన పనులు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి శాఖల సమన్వయం అవసరం!

రహదారులు కేవలం రవాణా అవసరాలకే పరిమితం కాకుండా గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కీలకంగా నిలుస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. మారుమూల గ్రామాలకు రహదారులు అందుబాటులోకి వస్తే అత్యవసర వైద్య సేవలు, విద్యా సౌకర్యాలు, నిత్యావసర వస్తువుల రవాణా మరింత సులభమవుతాయని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గిరిజన కుటుంబానికి చేరాలంటే మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి!

గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన పనుల పురోగతిని కూడా కలెక్టర్ సమీక్షించారు. తాగునీటి పథకాల కింద మంజూరైన పనులు, పూర్తయిన పనులు, పెండింగ్ పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గిరిజన గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎప్పటికప్పుడు సురక్షిత తాగునీరు అందేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

పెండింగ్ పనులపై నిరంతర పర్యవేక్షణ!

జిల్లాలోని మారుమూల ప్రాంతాల అభివృద్ధి విషయంలో అధికారులు ప్రత్యేక బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. వివిధ శాఖల పరిధిలో కొనసాగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, వాటి పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు. రహదారి సౌకర్యం లేని మిగిలిన ఆవాసాలను కూడా గుర్తించి, వాటికి కనెక్టివిటీ కల్పించే దిశగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్, ఈఈ ఐ. శ్రీనివాసరావు, డీఈలు భవాని, నాగరాజు, సుబ్బారావు, పి. వెంకటరమణ, రమేష్, సాలెం రాజ్, ఏఈ సత్యనారాయణతో పాటు వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమాలు తప్పనిసరిగా పాటించాలి - కార్యదర్శి షకీలా.

గోకవరం పెన్ పవర్ అక్టోబర్ 16:-స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలను అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని రంప యర్రంపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శి షకీలా హెచ్చరించారు.ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుండి గ్రామంలో ప్రతి వీధిలో పర్యటిస్తూ, ఎన్నికల నియమావళిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ సోదరభావంతో మెలగాలని ఆమె సూచించారు.

ఈ సందర్భంగా కార్యదర్శి షకీలా మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు అంటే మన కుటుంబాల నేపథ్యం ఉన్న ఎన్నికలు. కాబట్టి అందరూ మంచి ఆలోచనతో, సామరస్యంతో ఉండాలి. ముఖ్యంగా యువత ఆవేశాలకు లోను కాకుండా, బంధాలను, బంధుత్వాలను గుర్తుపెట్టుకుని, తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని కోరారు.ఎన్నికల నియమావళిలో భాగంగా గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న రాజకీయ నాయకుల విగ్రహాలకు గుడ్డలతో ముసుగులు వేయించారు, అనుమతి లేని ఫ్లెక్సీలను తొలగించడం వంటి చర్యలు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో కార్యదర్శి షకీలాతో పాటు గ్రామ మహిళా పోలీస్ అన్నపూర్ణ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో శ్రీ కనకదుర్గమ్మ దర్శనం

వైభవంగా 25వ దసరా మహోత్సవాలు



తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 16:తాళ్ళపూడిలోని ప్రసిద్ధ శ్రీ నవదుర్గాది పరివార శ్రీ చక్ర సహిత శ్రీ కనకదుర్గ అమ్మవార్ల దేవాలయంలో 25వ దసరా మహోత్సవాలు అత్యంత ఘనంగా, వైభవంగా జరుగుతున్నాయి. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ కనకదుర్గ అమ్మవారు శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు .మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచే భక్తులు క్యూ లైన్లలో వేచి ఉండి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో శోభాయమానంగా దర్శనమిచ్చిన అమ్మవారిని చూసి భక్తులు పులకించిపోయారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు నీలి సూర్యనారాయణ, నీలి శ్రీనివాస్ మాట్లాడుతూ... రజతోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న 25వ దసరా మహోత్సవాలకు సంబంధించి ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తులందరూ శరన్నవరాత్రి ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారి పూజా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. జగన్మాత కృపాకటాక్షాలు, అమ్మవారి ఆశీస్సులు అందరికీ లభించాలని ఆకాంక్షించారు.

మద్యానికి బానిసలై ద్విచక్ర వాహనాలు చోరీ

సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 16:మద్యానికి బానిసలైన యువకులు డబ్బులు కోసం వాహనాల చోరీకి దిగారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలు చోరీ చేసిన ఘటనలో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. నార్త్ జోన్ డిఎస్పి జీవన కోరుకొండ సీఐ మూర్తి, సీతానగరం ఎస్సై శ్రీను నాయక్ శు క్రవారం అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. సీతానగరం మండలంలోనీ మి ర్తి పాడు గ్రామానికి చెందిన ముళ్ళ ప్రవీణ్ కుమార్, చిటికిన సత్య కుమార్, మాణిక్యం మహేంద్ర అనే ముగ్గురు యువకులు జల్సాలుగా అలవాటు పడి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో 14 ద్విచక్ర వాహనాలను దొంగతనం చేశారు. వీరి నుంచి వాహనాలను స్వాధీనం చేసుకుని నిందితులను రాజమహేంద్రవరం కోర్టుకు హాజరు పరిచినట్లు సిఐ తెలిపారు.

ఎన్నికల నిర్వహణపై అధికారుల సమన్వయ సమావేశం

-ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు: ఎంపీడీవో ఇమ్మానియేల్

వి.ఆర్.పురం పెన్.పవర్.అక్టోబర్.16: స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇమ్మానియేల్ సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో శుక్రవారం రేఖపల్లి మండల పరిషత్ కార్యాలయం సమావేశపుహాలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి,ఇమ్మానియేల్,అధ్యక్షతనలో అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న రాజకీయ ఫ్లెక్సీలు,బ్యానర్లు,గోడ రాతలను వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత బృందాలకు స్పష్టం చేశారు.

ఎన్నికల విధుల్లో నియమితులైన మండల స్థాయి అధికారులు,ప్రాంతీయ పర్యవేక్షణ అధికారులు,తనిఖీ బృందాలకు వారి విధులు,బాధ్యతలపై దిశానిర్దేశం చేశారు.నగదు,మద్యం, బహుమతుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే,తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి తాగునీరు,విద్యుత్,మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయో లేదో పరిశీలించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేసి, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో మండల తహసీల్దార్ వై.సరస్వతి, మండల ఎన్నికల అధికారులు,వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,ఎన్నికల విధులకు నియమితులైన సిబ్బంది.స్థానిక ఎస్. ఐ.సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చండీ హోమం తరలివచ్చిన భక్తులు

* పాల్గొన్న మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 16: దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ ఆధ్వర్యంలో శుక్ర వారం అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం సందర్భంగా సప్తశతి చండీ హోమం నిర్వహించారు. బ్రహ్మశ్రీ కాళీపట్నం మణికంఠ నాగేంద్ర కుమార్ శర్మ ఆధ్వర్యంలో శ్రీరామనగర్ లోని గన్ని కృష్ణ నివాసం వద్ద వేదమంత్రాల నడుమ సప్తశతి చండీ హోమం జరిగింది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులతో పాటు, భక్తులు తరలివచ్చారు. సప్తశతి చండీ హోమం తర్వాత పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. ఈ హోమానికి విచ్చేసిన భక్తులు అమ్మవారిని దర్శించి ఆశీస్సులు అందుకున్నారు.

పూజా కార్యక్రమాల అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారికి పూజలు చేసి ఆశీస్సులు అందుకున్నారు. అన్న సమారాధన కార్యక్రమాన్ని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, రాజమండ్రి మునిసిపల్ ఎన్నికల పరిశీలకులు దేవినేని ఉమా, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి హాజరై అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా కందుల దుర్గేష్ మాట్లాడుతూ, కుల, మత, రాజకీయాలకు అతీతంగా చండీహోమం నిర్వహిస్తున్నారన న్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తుందన్నారు. గన్ని కృష్ణ మాట్లాడుతూ ప్రజలు, రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ అమ్మవారికి మూలా నక్షత్రం రోజున చండీ హోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశ్రావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్, ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం, ఆకుల వీర్రాజు టి కే విశ్వేశ్వర రెడ్డి, చల్లా శంకర్రావు, మార్ని వాసుదేవరావు, చెరుకూరి రామారావు, దేవరపల్లి కృష్ణ, గంగిన నారాయణరావు, బొప్పన నాగేశ్వరరావు, పెండ్యాల రామకృష్ణ, నిమ్మలపూడి గోవింద్, ,కంటిపూడి పద్మావతి, ,ఇన్నమూరి రాంబాబు, వాకచర్ల కృష్ణ, బట్లంకి ప్రకాష్, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత సామాజిక బాధ్యతగా మారాలి

రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 16: పరిశుభ్రమైన రాజమహేంద్ర వరం నిర్మాణానికి నగరపాలక చర్యలతో పాటు ప్రజల భాగస్వామ్యం కీలకమని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. 'రాజమహేంద్రవరం స్వచ్ఛోత్సవ్ –2026'లో భాగంగా నగరంలోని శ్రీ వేంకటేశ్వర ఆనం కళాకేంద్రం లో శుక్రవారం జరిగిన స్వచ్ఛ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛత, పారిశుధ్య నిర్వహణలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులు, విద్యార్థులు, హాస్పిటల్స్, హోటల్స్, రైతు బజార్లు సహా 22 కేటగిరీలలో 230 మందికి అవార్డులను ప్రదానం చేసి అభినందించారు. అనంతరం కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ, స్వచ్ఛత, పరిశుభ్రత, పారిశుధ్యంలో విశిష్ట సేవలు అందించిన వారిని అవార్డులతో సత్కరించడం అభినందనీయమన్నారు. నగర జనాభా 4 లక్షలు కాగా రోజుకి దాదాపు 160 టన్నుల చెత్త ఉత్పన్నమవు తోందన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా, విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించడం ద్వారా సమాజంలో శాశ్వతమైన, సానుకూల మార్పును తీసుకురావచ్చన్నారు. రేపటి పౌరులుగా తమ ఇళ్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు తారనారరు. ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్ -- రీయూజ్– రీసైకిల్) సెంటర్ల నిర్వహణ వాటి ప్రాముఖ్యత గురించి విద్యార్థులు వివరించడం ఆనందాన్ని కలిగించిందన్నారు.

స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు, ఆరోగ్యకరమైన పరిసరాలు ఆలోచనలు, అలవాట్లు, చర్యలు కూడా పరిశుభ్రంగా ఉండాలని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. . చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయడం, తడి–పొడి చెత్తను వేర్వేరుగా అందించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం అలవాట్లను పాటించాలని సూచించారు. ప్రజల సహకారం లేకుండా సంపూర్ణ స్వచ్ఛత సాధ్యం కాదన్నారు. ఇప్పటికే స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌లో రాజమహేంద్రవరం ప్రతిభ కనబరుస్తోందనన్నారు. ఇదే స్ఫూర్తితో అధికారులు, ప్రజలు సమన్వయంతో "స్వచ్ఛ రాజమహేంద్రవరం – ఆరోగ్యకర రాజమహేంద్రవరం" నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, సెక్రటరీ జి.శైలజవల్లి, ఎస్ఈ రీటా, ఎంహెచ్ఓ వినూత్న, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, ఈఈలు మదర్షా అలీ, మాధవి, అవార్డు గ్రహీతలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎం సి సి పై స్వర్ణ గ్రామ సిబ్బందికి సూచనలు

వై రామవరం, పెన్ పవర్, అక్టోబర్ 16 : మండలంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పై స్వర్ణ గ్రామ సిబ్బందికి సూచనలు సలహాలు ఎంపీపీ ఆఫీసు నందు శుక్రవారం ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో కే. బాపన్న దొర తెలిపారు.

ఆయన తెలిపిన వివరాల ప్రకారం 2026 ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం వివిధ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, వాల్ పోస్టర్లు తొలగించాలని, శిలాఫలకాలపై ముసుగులు వేయాలని సూచించారు. అదేవిధంగా రాజకీయ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులకు సహకారం అందించాలని అన్నారు. మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండడం కొరకు మండల తహసిల్దార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పంచాయతీ అభివృద్ధి అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.

ఖనీమా మసీదు అభివృద్ధి కి బిసిటీ రూ.15 లక్షలు వితరణ

– ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం, పెన్ , పవర్, అక్టోబర్ 16: నగరంలోని 2వ డివిజన్ నారాయణపురంలో ఉన్న ఖనీమా మసీదు పునర్నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. భవాని చారిటబుల్ ట్రస్ట్ (బిసిటీ) రూ.15 లక్షలతో చేపట్టిన పనుల పురోగతిని సమీక్షించారు. మసీదు అవసరాలు, ముస్లింల విశ్వాసాలు, మనోభావాలకు అనుగుణంగా నాణ్యతతో పనులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల్లో నారాయణపురంలో శిథిలావస్థలో ఉన్న మసీదు పునర్నిర్మాణం చేపడతానని హామీ మేరకు బాధ్యతగా భావించి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి తన కుటుంబం, తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నాయని స్పష్టం చేశారు. మైనారిటీలకు రాజకీయంగా అవకాశాలు కల్పించడంలో భాగంగా సయ్యద్ అఫ్సరీకి రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బాషా లిమ్రాకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ నూర్ బాషా ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అవకాశం కల్పించామ న్నారు. నియోజకవర్గంలో మైనారిటీ మత సంస్థల నిర్వహణకు ఈద్గా కమిటీ, బిలాల్ మసీదు, షాదీఖానా కమిటీ, మున్సిపల్ ముస్లిం బరియల్ గ్రౌండ్ కమిటీ, గొలుసుల పంజా కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాడితోట నూర్ మసీదు వద్ద రూ.5 లక్షలతో బయట షెడ్డు నిర్మాణానికి, అయేషా మసీదు వద్ద రూ.10 లక్షలతో లోపల షెడ్డు నిర్మాణానికి భవాని చారిటబుల్ ట్రస్ట్ సహకారం అందించినట్లు గుర్తుచేశారు. నాలుగో వార్డులోని బిలాల్ మసీదు పునర్నిర్మాణానికి రూ.లక్ష అందించడంతో పాటు, సుమారు 40 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పొజిషన్ సర్టిఫికెట్ సమస్యను పరిష్కరించినట్లు వెల్లడించారు. ముస్లిం నాయకులు మహమ్మద్ అబ్దుల్లా, భాష లిమ్రా, సయ్యద్ అప్సరీ, మహబూబ్ జానీ, అస్లాం, బషీరుద్దీన్ బాబు, బాబాఖాన్ (ఖాన్ భాయ్), జిలాని, అమిర్ రాజా, అహ్మదున్నిసా, ఉప్పులూరి జానకి రామయ్య, సలాది ఆనంద్, దొంగ నాగమణి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఏపీ నిట్ గ్రంథాలయంలో భక్తిశ్రద్ధలతో సరస్వతీ దేవి పూజ

తాడేపల్లిగూడెం, పెన్ పవర్. అక్టోబర్ 16 : నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలో శుక్రవారం సరస్వతీ దేవి పూజా కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. గ్రంథాలయ చైర్మన్, ఆచార్యులు డాక్టర్ కార్తికేయ శర్మ ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకలకు డీన్లు డాక్టర్ జి. రవికిరణ్ శాస్త్రి, డాక్టర్ జీబీ వీరేష్ కుమార్ పాల్గొని అమ్మవారి చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ విద్యాబుద్ధులు, జ్ఞాన విజ్ఞానాలను ప్రసాదించే సరస్వతీ దేవికి విశేష అర్చనలు, పూజలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కిరణ్ శాస్త్రి, డాక్టర్ వీరేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అధ్యాపకులు, పరిశోధకులు తమ పరిశోధనల్లో నూతన ఆవిష్కరణలు సాధించాలని ఆకాంక్షించారు. సంస్థ సమగ్ర అభివృద్ధితో పాటు విద్యార్థుల విద్యా ప్రగతి, అధ్యాపకుల పరిశోధనా విజయాలకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. విద్యార్థుల్లో జ్ఞాన సముపార్జనతో పాటు సృజనాత్మక ఆలోచనలు, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. విద్యార్థులు గ్రంథాలయంలోని విజ్ఞాన వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. పూజా కార్యక్రమాన్ని పురస్కరించుకుని గ్రంథాలయ ప్రాంగణాన్ని పుష్పాలు, రంగవల్లులతో అందంగా అలంకరించారు. ఈ వేడుకల్లో పలువురు ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు భారీగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తి, ఆధ్యాత్మికతతో పాటు విద్యా ప్రాధాన్యతను చాటిచెప్పిన ఈ కార్యక్రమం గ్రంథాలయ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పింది. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ జి.సంతోష్ కుమార్, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ రాజేశ్వర రెడ్డి, డాక్టర్ ప్రత్యూష జయంతి, డాక్టర్ హైమావతి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ధర్మతేజ, ఎఆర్ రవికాంత్, అసిస్టెంట్ లైబ్రేరియన్ కమల మహంతి, సూపరిండెండెంట్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

తాడేపల్లిగూడెం నియోజవర్గంలో రెండు జెడ్పిటిసిలు ఎంపీటీసీలకు దాదాపుగా అభ్యర్థులు ఖరారు

తాడేపల్లిగూడెం. పెన్ పవర్. అక్టోబర్ 16. తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కార్యాలయం నాయకులు, కార్యకర్తల సందడితో కోలాహలంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియపై నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్‌చార్జి వడ్డీ రఘురాం నాయుడు దృష్టి సారించారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ పదవుల ఆశావహులు పార్టీ కార్యాలయానికి చేరుకోవడంతో అక్కడ సందడి నెలకొంది. తమకు అవకాశం కల్పించాలని పలువురు ఆశావహులు పార్టీ నాయకత్వాన్ని కోరుతున్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థుల ఎంపిక, పార్టీ శ్రేణులతో సమన్వయం వంటి అంశాలపై నాయకత్వం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా నాయకులు దృష్టి సారిస్తున్న నేపథ్యంలో పార్టీ కార్యాలయం రాజకీయ సందడికి వేదికగా మారింది.

సరస్వతి దేవి అలంకారంలో శ్రీదేవి మహంకాళమ్మతల్లి

తాడేపల్లిగూడెం. పెన్ పవర్. అక్టోబర్ 11. ఏలూరురోడ్డులోని వించేసియున్న శ్రీదేవి మహంకాళమ్మతల్లి ప్రతిరూప ఆలయం 8వ వార్షిక దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6 రోజున శుక్రవారం, శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో శ్రీదేవి మహంకాళమ్మతల్లిని అలంకరించారు.

దసరా ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు అమ్మవారి అలంకరణకు దంపతులు

కొండాశ్రీనివాసరావు, శ్రీమతి లక్ష్మితలసి దంపతులు పాల్గొన్నారు. సరస్వతీ దేవి అలంకరణ తొ ఆలయ ప్రాంగణంలో చిన్నారులతో సరస్వతీ దేవి పూజా లు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో కుంకుమ పూజలు నిర్వహించారు. లలితా సహస్రనామ పారాయణ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి సన్నిధిలో లలితా సహస్రనామ పారాయణ నిర్వహించారు. దసరా సందర్భంగా 6 రోజున సరస్వతీ దేవి అలంకారంలోని అమ్మవారిని దర్శించికోవడానికి భక్తులు విశేషంగా వచ్చారు. ఏలూరు రోడ్లోని ఆలయ పరిసర ప్రాంతాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. శ్రీదేవి మహంకాళమ్మతల్లి ఆలయ వ్యవస్థాపకులు మరియు నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ అధ్యక్షులు యెగ్గిన నాగబాబుగారు, మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు.

పోలవరం నిర్వాసితులకు భూముల కొనుగోలుకు చర్యలు

రైతుల భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు

భూముల విక్రయానికి ముందుకొచ్చే రైతులు వివరాలు అందించాలని సూచన

గంగవరం, పెన్ పవర్ అక్టోబర్ 16: పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు భూములు కేటాయించేందుకు గంగవరం మండలంలో రైతుల నుంచి భూముల కొనుగోలుకు చర్యలు చేపడుతున్నట్లు పోలవరం ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శు క్రవారం గంగవరం మండలంలో రెవెన్యూ సిబ్బంది గుర్తించిన రైతుల భూములను ఆయన క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించారు. ఈ సందర్భంగా భూముల వివరాలు, వాటి స్థితిగతులను రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులైన కుటుంబాలకు భూములు కేటాయించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ఇందులో భాగంగా భూములు విక్రయించేందుకు ఆసక్తి చూపుతున్న రైతులు సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారుల (వీఆర్వో) ద్వారా తమ వివరాలను రెవెన్యూ శాఖకు అందించాలని సూచించారు. భూముల విక్రయానికి ముందుకొచ్చే రైతులు ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, పట్టాదారు పాస్ పుస్తకం, అడంగల్‌తో పాటు భూములకు సంబంధించిన ఇతర అవసరమైన పత్రాలను జతచేసి సమర్పించాలని తెలిపారు. రైతులు అందజేసిన వివరాలను రెవెన్యూ అధికారులు పరిశీలించి తదుపరి చర్యలు చేపడతారని పేర్కొన్నారు. భూముల కొనుగోలు ప్రక్రియలో రైతులు రెవెన్యూ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వెంకన్న, వీఆర్ఏ, పలువురు రైతులు, మాజీ సర్పంచ్ మడకం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో 19న సామూహిక కుంకుమ పూజ

దేవీ నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమం

భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి: కట్రం చిన్నాలు దొర

గంగవరం, పెన్ పవర్ అక్టోబర్ 16: దసరా ఉత్సవాలు, దేవీ నవరాత్రుల సందర్భంగా గంగవరం మండల కేంద్రంలో ఈ నెల 19వ తేదీ సోమవారం సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు కట్రం చిన్నాలు దొర తెలిపారు. రాజమహేంద్రవరం వనవాసీ ధర్మ రక్షణ సమితి, సమరసత సేవా ఫౌండేషన్ (ఎస్ఎస్ఎఫ్) సంయుక్త ఆధ్వర్యంలో గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఉదయం 10 గంటలకు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ, ఆధ్యాత్మిక చైతన్యం, భక్తిభావం పెంపొందించడమే లక్ష్యంగా సామూహిక కుంకుమ పూజ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే భక్తులకు పసుపు, కుంకుమ, గాజులు, జాకెట్ ముక్క, అమ్మవారి చిత్రపటాలను ఉచితంగా అందజేస్తామని తెలిపారు. పూజలో పాల్గొనే భక్తులు తమ వెంట పళ్లెం, గ్లాసు, బియ్యం, రెండు కొబ్బరికాయలు, పూలు, పండ్లు తీసుకురావాలని సూచించారు. సామూహిక కుంకుమ పూజ అనంతరం భక్తులందరికీ అన్నసంతర్పణ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దసరా నవరాత్రుల పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో గంగవరం మండలంతో పాటు పరిసర గ్రామాల హిందూ బంధువులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కట్రం చిన్నాలు దొర కోరారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com